بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్

**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly **BADAR** Qadian

**Telugu**

www.akhbarbadrqadian.in

సంపుటి 5

సంచిక 39

వార్షిక చందా 500/-రూ॥

**24 సెప్టెంబర్ 2020, 06 సఫర్ 1442, హి.ఖ 24 తబూక్ 1399, హి.శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَالَّذِیۡنَ اٰمَنُوۡا وَعَمِلُوا الصّٰلِحٰتِ سَنُدۡخِلُھُمۡ جَنّٰتٍ تَجۡرِیۡ مِنۡ تَحۡتِھَا الۡاَنۡھٰرُ خٰلِدِیۡنَ فِیۡھَاۤ اَبَدًا (النساء:58)

" విశ్వసించిన వారికి, సత్కృతులు చేయువారికి మేము తప్పక పంట కాలువలతో కళ కళలాడు స్వర్గముల లోనికి ప్రవేశము కలిగింతుము. వారు వాటిలోనే ఎల్లప్పుడు ఉందురు.

(నిసా: 58)

ఓ యూరప్ నీవు కూడ శాంతియతముగా లేవు. ఓ ఆసియా నీవు కూడ సురక్షితముగా లేవు. ఓ ద్వీపవాసులారా! మీ కల్పిత దేవుడు మీకు సహాయము చేయడు. నేను పట్టణములు కూలుటను చూస్తున్నాను, నివాసస్థానాలు ఎడారులుగా కనిపిస్తున్నాయి.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ఒకసారి నా సోదరుడు మిర్జా గులాం ఖాదిర్ కొద్ది కాలమే అనగా పదిహేను రోజులు జీవించునని నాకు స్వప్నములో చూపబడింది. ఆ తరువాత అతడు తీవ్ర అనారోగ్యానికి గురైనాడు.అతడు శరీరం లో ఎముకలు కనిపించే విధముగా బలహీనపడిపోయాడు.మంచం పై కూర్చున్నా కూడ కనిపించరాని స్థితి. మలమూత్రాలు మీదనే చేసుకునేవారు. స్పృహ లేని స్థితిలో యుండేవారు. నా తండ్రి మీర్జా గులాం ముర్తజా గారు గొప్ప వైద్యులు వారు కూడ ఆశ వదిలించుకొని ఇక ఇతడు కొద్ది రోజులే బ్రతుకునని చేప్పారు. ఆ కాలంలో నాది యుక్త వయస్సు ప్రార్థన చేయు శక్తి నాలో యుండెను. అల్లాహ్ ప్రతి విషయము పట్ల సర్వశక్తులు గలవాడని విశ్వసించే స్వభావము నాది. వాస్తవానికి అతని శక్తులను ఎవరూ అంచన వేయలేరు. అతని వాగ్దానానికి విరుద్ధమైన, అతని గొప్పతనానికి వ్యతిరేకమైన మరియు అతని ఏకత్వానికి విరుద్ధమైన విషయములు తప్ప అన్నీ అతనికి సాధ్యమైన అంశములే. అందుచే నేను ఈ తీవ్ర అనారోగ్యపరిస్థితిలో కూడ అతని గూర్చి దువా చేయనారంభించాను.ఈ దువా ద్వారా నేను మూడు విషయములలో నా పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని భావించాను.
మొదలు నా దువాను అల్లాహ్ స్వీకరిస్తాడా?దానికి నేను అర్హున్నెనా? రెండవది, హెచ్చరిక రూపంలో చూపబడిన స్వప్నము, దివ్యవాణీలలో ఆలస్యము జరుగునా?లేదా ? మూడవది,తీవ్ర అనారోగ్యానికి గురై అస్తిపంజరంగా మిగిలిన వ్యక్తి స్వస్థత పొందగలడా? లేదా? ఈ విధముగా ఆలోచిస్తూ నేను దువా చేయనారంభించాను.నా పై సర్వ అధికారాలు గల అల్లాహ్ ప్రమాణము, దువా చేయుటతోనే అతనిలో మార్పు కనిపించింది. ఆ రోజుల్లోనే అతడు హాలులో నడుస్తున్నట్లుగా నేను స్వప్నములో చూశాను. కాని అప్పుడు ఇతరుల సహాయం లేకుండ ప్రక్కకు తిరుగలేని పరిస్థితి. దువా చేస్తూ పదిహేను రోజులు గడిచింది. ఆ తరువాత అతనిలో ఆరోగ్య బహిర్గత లక్షణాలు కనిపించాయి. కొద్ది దూరం నడవాలని అతడు కోరిక వ్యక్తపరిచాడు. ఇతరుల సహాయంతో నిలబడి కర్ర సహాయంతో నడవసాగెను. తరువాత కర్రను కూడ వదిలిలేసి కొద్ది రోజుల్లోనే పూర్తి ఆరోగ్యాన్ని పొంది పదిహేను సంవత్సరాలు జీవించి మరణించారు. అల్లాహ్ తాలా అతని జీవిత పదిహేను రోజులను పదిహేను సం॥ రాలుగా మార్చినాడని ఈ సంఘటన ద్వార మనకు తెలియుచున్నది.ఇతడే మా దేవుడు, తన భవిష్యవాణులను తాను మార్చి పూర్తి చేయగల శక్తి గలవాడు. కాని మా వ్యతిరేకులు అల్లాహ్ కు ఆ శక్తి లేదని అంటారు.

ఒకసారి స్వప్నావస్థలో నేను అల్లాహ్ ను దర్శించాను. నేను కొన్ని సంఘటనలు ఇలా జరుగుతే బాగుండునని నా చేతితో కొన్ని భవిష్యవాణులు వ్రాసి సంతకం కొరకు ఆ కాగితాన్ని అల్లాహ్ ముందు ప్రవేశపెట్టాను. అల్లాహ్ తాలా ఆలస్యము చేయకుండా ఎర్రని సిరా పెన్నుతో సంతకం చేసినాడు. సంతకం చేసేముందు పెన్నులో సిరా ఎక్కువైనప్పుడు చిలుకరించుట్లుగా పెన్నును చిలుకరించి సంతకం చేసినాడు.అల్లాహ్ తాలా నేను కోరినట్లుగా ఆ విషయాల పై ఆమోదముద్ర వేసి నన్ను కరుణించిన విధానాన్ని చూసి నేను ఆశ్చర్యపోయాను.ఆ తరువాత నేను మేల్కొన్నాను.ఆ సమయంలో అబ్దుల్లాహ్ సన్నూరి గారు మసీదు గదిలో నా పాదాలు మసాజ్ చేస్తూ నా వెంటే వున్నారు.అతని కళ్ల ముందే పరోక్షంగా నా చొక్కా మరియు అతని టోపి పై ఎర్రని చుక్కలు పడ్డాయి. వింత ఏమనగా ఎర్రని చుక్కలు పడుట మరియు పెన్నును చిలుకరించుట క్షణం తేడా లేకుండా ఏకకాలంలో జరిగాయి. ఆధ్యాత్మికేతర వ్యక్తి ఈ రహస్యాన్ని నమ్మలేడు, అనుమానించును, దీనిని ఒక స్వప్నము కింద జతకట్టును. కాని ఆధ్యాత్మికత పరిజ్ఞానముగల వ్యక్తి దీనిని అనుమానించడు. ఇదే విధముగా దేవుడు నిర్జీవులను సజీవులుగా జేస్తాడు. ఈ వృత్తాంతాన్ని మొత్తం అబ్దుల్లాహ్ సన్నూరి గారికి వినిపించాను. ఆ సమయంలో నా కళ్లలో నుండి కన్నీరు ప్రవహిస్తుండెను. అబ్దుల్లాహ్ సన్నూరి గారు ఈ స్వప్నానికి ప్రత్యక్ష సాక్షి. దీనితో అతడు చాలా ప్రభావితం చెంది శుభంగా భావిస్తూ నా చొక్కా ను తీసుకున్నాడు. నేటికి అది అతని వద్ద గలదు.

భూకంపాలు సంభవించక ముందే భూమి పై తల క్రిందులు చేయు భూకంపాలు సంభవించునని నా తరుపున ఎన్నో సార్లు వార్తలు ప్రచురించబడినాయి. నా భవిష్యవాణి ప్రకారముగా సాన్‌ఫ్రాన్సిస్కో మరియు ఫార్మోసా వగైరా ప్రదేశాలలో సంభవించిన భూకంపాలు అందరికి తెలిసినవే. కాని ప్రస్తుతం 16 అగస్టు 1906న అమేరికా ధక్షిణ భూభాగం చిల్లీ రాష్ట్రం లో గొప్ప భూకంపం సంభవించింది. ఇది గతంలో సంభవించిన భూకంపాల కంటే తక్కువేమి కాదు. ఇది పదిహేను చిన్న పెద్ద నగరాలను, పట్టణాలను నాశనం చేసింది. వేలకొద్ది మంది మరణించారు. పది లక్షల మంది నేటికి నిరాశ్రయులుగా మిగిలి యున్నారు. ఇది నిదర్శనమెట్లగును, ఈ భూకంపాలు పంజాబ్ లో ఎందుకు రాలేదని బహుశ మూర్ఖులు ప్రశ్నిస్తారు.కాని దేవుడు పంజాబ్ కే కాదు సర్వ ప్రపంచానికి దేవుడని వారికి తెలియదు. మొత్తం ప్రపంచం కొరకు ఈ వార్తలు పంపినాడు, కేవలం పంజాబ్ కొరకే కాదు. దేవుని భవిష్యవాణీలను అన్యాయంగా తోసిపుచ్చడం, దేవుని సత్యాన్ని కప్పి పుచ్చాలనుకోవడం వారి దురదృష్టం. అయినా ఇలాంటి తిరస్కరణతో సత్యం దాగదు.

భూకంపాల గూర్చి అల్లాహ్ నాకు వార్తలనందిచాడు, ఆ భవిష్యవాణుల అనుసారముగా అమేరికాలో భూకంపాలు వచ్చినట్లే యూరప్ లో కూడ వచ్చాయి. అంతేగాక ఆసియా లో కూడ వివిధ ప్రదేశాలలో వచ్చును.అందులో కొన్ని అంతిమదిన దృశ్యాన్ని తలపించును. మరణాల వలన రక్తపు మడుగులు ప్రవహించును. ఈ మృత్యువు నుండి పక్షులు,జంతువులు కూడ తప్పించుకోలేవు. మానవ చరిత్రలో ఎన్నడూ లేని విధముగా భయంకర విపత్తు సంభవించును. అధిక ప్రదేశాలు గతంలో మానవ మనుగడ లేనట్లుగా తలపించును. దీనికి తోడు భూమ్యాకాశాల పై భయంకర విపత్తులు సంభవించును. ఇవి సాధారణమైన సంఘటనలు కావని ప్రతి వివేకవంతుడు గ్రహించును. వేధాంత గ్రంథాల ఏ పన్నాలో కూడ వీటి ప్రస్తావన కనిపించదు. అప్పుడు మానవునికి ఇది ఏం జరుగుతుందనే ఆందోళన కల్గును. కొందరు రక్షించబడుదురు మరికొందరు మరణింతురు. ప్రపంచం అంతిమదిన దృశ్యాన్ని చూచు ఆ ఘడియ చాలా దగ్గర్లోనే గలదు. తలుపులు తడుతున్నట్లు నేను చూస్తున్నాను. భూకంపాలు కాకుండ ఇంకా ఎన్నో భయంకర విపత్తులు బహిర్గతమగును. కొన్ని ఆకాశం నుండి మరికొన్ని భూమి నుండి. మానవుడు తన సృష్టికర్తను ప్రార్థించక ప్రాపంచిక విషయాల్లో మునిగిపోవుటయే దీనికి ప్రధాన కారణం. నేను అవతరించనట్లైతే ఈ విపత్తులు సంభవించుటలో కొంత ఆలస్యము జరిగేది.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-**

## వ్యాసం: దైవ మార్గములో ఖర్చు చేయుడం.

వ్యాసకర్త: **మౌలాన అతావుల్ ముజీబ్ రాషిద్**
(ఇమాం మస్జిద్ ఫజల్ లండన్)

అల్లాహ్ తాలా మానవున్ని ఈ ప్రపంచములో కేవలం తన దాసునిగా జీవితం కొనసాగిస్తూ , తన అనుగ్రహములను పొందు మార్గములను అనుచరించుటకే పుట్టించెను. తద్వారా మానవుడు ఈ ఆచరణాత్మక లోకం నుండి ఫలితములు అందించబడు లోకమునకు వెళ్లినప్పుడు తన జీవిత లక్ష్యంలో ఉత్తీర్ణుడై దైవానుగ్రహపు శాశ్వతమైన స్వర్గపు తోటలో ప్రవేశించును. ఈ వైభవోపేతమైన సాధన కోసం అల్లాహ్ తాలా మానవునికి కల్పించిన సువర్ణవకాశాలలో ఒక అవకాశం దైవ మార్గములో ఖర్చు చేయడం. అనగా అల్లాహ్ ప్రీతిని పొందుటకై స్వచ్ఛమైన మనస్సుతో ఖర్చు చేయడం. ఈ వ్యాసంలో ఈ అంశానికి చెందిన కొన్ని విషయాలను నేను మీ ముందు ప్రస్తావించెదను.

**పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు:**

విశ్వాసుల సన్మార్గం, మార్గదర్శకం కోసం అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్ రూపంలో ఒక సంపూర్ణ ధర్మ శాస్త్రమును అవతరింపజెసెను. ఆ ధర్మ శాస్త్రమునకు **హుదన్ ల్లిన్నాస్** అని, ప్రత్యేకించి **హుదన్ లిల్ ముత్తఖీన్** అని నామకరణము కూడ చేశాడు. అందులో మానవుడు తన జీవిత లక్ష్యమును సాధించుటకు కావలసిన అవసరాలకు చెందిన అంశాలన్నింటిని ఎంతో స్పష్టముగా వివరించాడు. ఆ అంశాలలో ఒక ప్రముఖమైన అంశంగా దైవ మార్గంలో తన సంపధను ఖర్చు చేయుటను చెప్పుకోవచ్చును. ఎంతో ప్రోద్భలముతో, ఎంతో విశ్లేషనలతో పవిత్ర ఖుర్ఆన్‌లో బోధించిన విధానమును చూసినచో దైవ మార్గంలో ఖర్చు అంశంకు ఎంత ప్రాముఖ్యత ఉన్నదో మనకు అర్థమవుతుంది. అంతేగాకుండా ఆ మార్గంను అనుసరించినప్పుడే మానవుని జీవిత లక్ష్యం నెరవేరుతుందనే విషయం కూడ అర్థమవుతంది.

పవిత్ర ఖుర్ఆన్ పారయణం ప్రారంభించాగానే బఖర అధ్యాయపు ప్రారంభపు ఈ సూక్తి మన శ్రద్ధను తనవైపు త్రిప్పుకొంటుంది. అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను:

**"జాలికల్ కితాబు లా రైబ ఫిహీ, హుదల్లిల్ ముత్తకీన్ "**
**(బఖర:3)**

అనగా ఈ పవిత్ర ఖుర్ఆన్ ఒక సమగ్ర మరియు సంశయము లేని ఎంతో వైభవోపేతమైన వాగ్దాత గ్రంథము. మరియు ధర్మ నిష్టాపరులకు ఇది మార్గదర్శకము. ఇక్కడ తలెత్తు సందేహం ఏమిటనగా, విశ్వాసులనగా ఎవరు?. మానవుడు విశ్వాసిగా ఎలా మారగలడు?. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను.

" **అల్లజీన యూమినూన బిల్ ఘైభి వ యుఖీ మూనస్వలాత వ మిమ్మ రజక్‌నాహుం యున్‌ఫికూన్** "
**(బఖర:4)**

విశ్వాసులనగా, కంటికి కనబడని దానిని విశ్వసించి ప్రార్థనలు సల్పువారు, మేమిచ్చిన దానిలో నుండి ఖర్చు చేయువారు.

ఈ సూక్తిలో ధర్మనిష్టాపరులకు అనగా వాస్తవముగా సఫలీకృతలు అగువారికి చెందిన రెండు ప్రాథమిక గుర్తులను తెలియజేయడమైనది. ఈ గుర్తుల ద్వారనే వారిని త్వరగా గుర్తుపట్టగలము. చివరికి మానవుడు ఈ మార్గాలను అనుసరించే తన జీవిత లక్ష్యమును, దేవుని ప్రీతిని, సామిప్యంను పొందగలడు.

ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ధర్మ నిష్టాపరతను అనుసరించు, ధర్మనిష్టాపరతను అనుసరించని వ్యక్తికి చెందిన చిహ్నామును తెలుపడమైనది. ధర్మ నిష్టాపరుడు తన జీవితపు క్షణక్షణంను సమర్పించుకొను విధముగా తన జీవితమును జీవిస్తాడు. అంతేగాకా అతడు పొందినదంతయు కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహము కరుణల వలనే సాధించాననే అవగాహనను కూడ కల్గి ఉంటాడు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ నగ్న సత్యాన్ని ఎంతో అధ్భుతముగా తెలియపర్చారు:

**అన్ని నీవు అనుగ్రహించినవే, ఇంటి నుండి నేనేమి తీసుకరాలేదు.**

ఆ అధికారిపై పూర్తి నమ్మకం కల్గిన తరువాతనే ఒక విశ్వాసుని జీవితము మంతయు ఈ విధముగా కొనసాగును. అనగా అతడు తన ప్రతి వస్తువును దైవానుగ్రహముగానే భావించి ఎంతో సంతోషంతో, నమ్మకంతో, స్వచ్ఛతతో, విశ్వాసంతో దేవుని మార్గంలో ఖర్చు చేయును, చేస్తూనే ఉండును. తన ధనము, ప్రాణము, గౌరవము, మానమును, తన దైవ శక్తి యుక్తులనుఅతని మార్గములో అర్పిస్తూనే ఉంటాడు. అతని మార్గంలో సర్వం సమర్పించిన తరువాత అతని అంతర్మధనం నుండి ఈ శబ్ధం వినిపించును.

**ప్రాణమును అర్పించెను, అది కూడ అతను ఇచ్చినదే**
**వాస్తవమేమనగా దాని హక్కు నెరవేరలేదు.**

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయంను ఎంతో వివేక దృష్టితో ఈ విధముగా తెల్పిరి:

**దేవున్ని ఆ ప్రజలే ప్రేమిస్తారు,**
**ఎవరు తమ సర్వస్వమును అతనిపై అర్పించెదరో.**
**ఉంటారు రాత్రింభవళ్ళు ఆ భావనల చింతనలోనే,**
**ఆ అధ్వితీయుడు ఎప్పుడు ప్రీతిని చూపునని.**
**సమర్పించిరి అతనికి, ధనము, ప్రాణమును పదే పదే,**
**అయినా కూడ భయం వారి గుండెలలోనే ఉన్నది.**

ధార్మిక అవసరాల కోసం తమ ధనమును ఖర్చు చేయు అంశంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో విరివిగా ప్రస్తావించడం జరిగినది. అల్లాహ్ తలా ఈ విషయంలో పదే పదే ప్రోద్భల్యం చూపించాడు. సర్వజ్ఞుడైన మీ దైవం మీరు చేయు ధన త్యాగాలను వీక్షించును, గ్రహించును. అంతేగాకా అతడు వారి సత్కర్మలకు ఫలములను లెక్కగట్టి కాకుండా అసంఖ్యాకముగా, అతడు కోరిన వారికి అనంతముగా అనుగ్రహిస్తూనే ఉంటాడు.

అల్లాహ్ తాలా దైవ మార్గంలో ఖర్చు చేయు విషయమును దైవ మార్గములో పోరాడు అంశంతో సమానముగా పోల్చాడు. పైగా దీనిని ఒక వ్యాపార దృక్పథంగా వర్ణించాడు.

ఈ విషయాన్ని తెల్పుచూ అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలుపెను:

"ఓ విశ్వాసులారా! మిమ్ములను ఒక బాధకరమైన శిక్ష నుండి ముక్తి నిచ్చు వ్యాపారమును గూర్చి మీకు నేను తెల్పుదునా?, మీరు అల్లాహ్‌ను, అతని ప్రవక్తను విశ్వసించుము, అల్లాహ్ మార్గము నందు తమ ఆస్తి పాస్తులను, తన ప్రాణములతో యుద్ధము చేయుము, మీరు గుర్తెరిగినచో ఇది మీకు చాలా ఉత్తమమైనది. అతడు మీ పాపాలను క్షమించును, తీరములలో పంట కాలువలు ప్రవహించు స్వర్గములలో సదా ఉండు, స్వర్గములోని పవిత్ర గృహములలో మిమ్ములను ప్రవేశింప జేయును. ఇది చాలా గొప్ప విజయము. మీరు చాలా ఇష్టపడు మరొక శుభవార్త కూడ అల్లాహ్ వైపు నుండి సహాయము సమీప విజయమున్నది. కనుక నీవు విశ్వాసులకు శుభవార్త నిమ్ము."

**(సూరహ్ సఫ్ : 11-14)**

ఈ సూక్తులలో అల్లాహ్ తాలా దైవ మార్గములో ఖర్చు చేయుటలో గల శుభములను సంక్షిప్తముగా, సంపూర్ణముగా వివరించడం జరిగింది. ప్రపంచములో లభించే బహుమానములు, దేవుని సహాయ సహకారములను గూర్చి కూడ ఇందులో పేర్కొనడం జరిగింది. అంతేగాకా ప్రళయ కాలంలో భయంకరమైన శిక్షల నుండి ముక్తిని పొందు మార్గములను గూర్చి, పాపముల క్షమాపణలను గూర్చి , శాశ్వతమైన దేవుని స్వర్గపు తోటలలో ప్రవేశించు విధానాలను గూర్చిన శుభవార్తలను ఇవ్వడం జరిగింది. ఆర్థిక త్యాగాలతో దైవ మార్గములో పోరాడు వారికి అల్లాహ్ తాలా యొక్క ఈ అనుగ్రహములన్నియు లభించును. ఈ అనుగ్రహములతో వారి ఇహ, పర లోకముల సంచులు నిండుతాయి. **(11వ పేజిలో చదువుము).**

# జుమా ప్రసంగము

బద్రి అనుచరులలో నేడు ప్రస్తావించుచున్న అనుచరుని పేరు హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి. హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి గారి తండ్రి పేరు అవామ్ బిన్ ఖువైలద్ కాగా, తల్లి పేరు సఫియా బిన్త్ అబ్దుల్ ముత్తలిబ్. వీరు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మేనత్త అవుతారు. హజ్రత్ జుబైర్ రజి వంశ వృక్షం ఖుసి బిన్ కలాబ్ వద్ద హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలుస్తుంది.

హజ్రత్ జుబైర్ రజి ఇస్లాంను స్వీకరించినప్పుడు వారిని ఇస్లాం నుండి దూరం చేసి తిరిగి అవిశ్వాసులలో కలుపుకోవడం కోసం వారి పిన్నాన్న వారిని ఒక చాపలో చుట్టి అందులో పొగ పెట్టేవాడు. కాని వారు మాత్రం ఇకపై నేను అవిశ్వాసులలో తిరిగి చేరను అని భీష్మించి కుర్చున్నారు.

హజ్రత్ జుబైర్ రజి బదర్ మరియు ఉహద్ యుద్ధాలతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు పాల్గొన్నారు. ఉహద్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట నిలకడగానే ఉన్నారు. హుజూర్‌తో మరణంపై బైఅత్ చేశారు. మక్కా విజయ సందర్భములో ముహాజిర్ల యొక్క మూడు పతాకాలలో ఒక పతాకం హజ్రత్ జుబైర్ రజి చేతిలో ఉండెను.

హజ్రత్ హాతిబ్ బిన్ బల్తఅహ్ ఒక మహిళ ద్వారా మక్కా అవిశ్వాసులకు ఒక రాజ రహస్యంను పంపుచూ వ్రాసి పంపిన లేఖను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశంతో తీసుకొని వచ్చిన ముగ్గురు వ్యక్తులలో హజ్రత్ జుబైర్ రజి కూడ ఒకరు.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాను జయించి నప్పుడు హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి హుజూర్ (స)కు ఎడమ వైపున ఉన్నటు వంటి సైన్యానికి మరియు హజ్రత్ మిఖ్దాద్ బిన్ అస్వద్ రజి కుడి వైపున ఉన్నటు వంటి సైన్యానికి నాయకులుగా వ్యవహరించారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో విజయవంతముగా ప్రవేశించినప్పుడు ప్రజలు శాంతియుతముగా ఉన్నారు. ఆ ఇరువురు నాయకులు అనగా హజ్రత్ జుబైర్ రజి మరియు హజ్రత్ మిఖ్దాద్ రజి తమ తమ గుర్రాలపై వచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నిలబడ్డారు.

హజ్రత్ ఉమర్ రజి మృతి చెందు సమయంలో ప్రజలు ఓ అమీరుల్ మోమినీన్! మీ తరువాత ఒకరిని ఖలీఫాగా నియమించండి అని అభ్యర్థించగా హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కొరకు నేను అనుచరులలో కొందరినే అర్హులుగా భావిస్తున్నాను. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మరణ సమయంలో కూడ వారిపట్ల సంతృప్తిని వ్యక్త పరిచారు. ఆ కొందరు అనుచరులలో హజ్రత్ అలీ రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ సఅద్ రజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిలు గలరు అని తెల్పినారు.

మొత్తానికి ఈ ఘటనకు చెందిన వివరణ కొన్ని రోజుల ముందే ప్రస్తావించాను. ఇక్కడ కూడ హజ్రత్ జుబైర్ రజి ప్రస్తావన కారణంగా వివరించాను. హజ్రత్ జుబైర్ రజి ప్రస్తావన ఇంకా కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్ వచ్చే జుమాలో ప్రసంగిస్తాను.

ఇప్పుడు నేను కొన్ని అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును. వీరి సద్గుణములను కూడ తెలుపుతాను. ప్రస్తావించబడనున్న మొదటి అంత్యక్రియ ప్రార్థన మి'రాజ్ అహ్మద్ షహీద్ గారిది. వీరు మహ్మూద్ అహ్మద్ ఆఫ్ డోగ్రి గార్డెన్ జిల్లా పిశావర్ గారి కుమారులు. వీరిని అహ్మదియ్య సంస్థ వ్యతిరేకులు ఆగస్టు 12వ తేదీన రాత్రి 9 గం॥లకు వారి మెడికల్ స్టోర్ వద్ద కాల్చి చంపారు. రెండవ జనాజ చిరంజీవి అదీబ్ అహ్మద్ నాసిర్ మురబ్బి సిల్సిల గారిది. వీరు ముహ్మద్ నాసిర్ డోగర్ గారు ఏథిపూర్ నారూవాల్ కుమారులు. ఆగస్టు 9వ తేదీన కొద్దిపాటి అనారోగ్యము తర్వాత మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా అలైహి రాజివూన్. నేను ప్రస్తావించనున్న మరో జనాజ గౌ॥ హమీద్ అహ్మద్ షేఖ్ గారిది. వీరు షేఖ్ ముహమ్మద్ హుసేన్ గారి కుమారులు. ఆగస్టు 12వ తేదీన గుండె నొప్పితో వీరు 85 సంవత్సరముల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

వాస్తవానికి వివిధ రకాలుగా జమాఅత్ సేవ చేయు అనుగ్రహమును వీరు పొందారు. వీరి పిల్లలకు కూడ వీరి సత్కార్యములను కొనసాగించుటకు అనుగ్రహించుగాక! మృతునితో కరుణ, క్షమాగుణంతో వ్యవహరించుగాక! స్థాయి అంతస్థులను పెంచుగాక! జుమా తర్వాత ఇన్షాఅల్లాహ్ ఈ ముగ్గురి జనాజ నమాజులను చదివించెదను.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 21 ఆగష్టు 2020, (21 జహూర్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

బద్రి అనుచరులలో నేడు ప్రస్తావించుచున్న అనుచరుని పేరు హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి. హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి గారి తండ్రి పేరు అవామ్ బిన్ ఖువైలద్ కాగా, తల్లి పేరు సఫియా బిన్త్ అబ్దుల్ ముత్తలిబ్. వీరు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మేనత్త అవుతారు. హజ్రత్ జుబైర్ రజి వంశ వృక్షం ఖుసి బిన్ కలాబ్ వద్ద హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలుస్తుంది. హజ్రత్ జుబైర్ రజి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర సతీమణి అయినా హజ్రత్ ఖదీజా రజి సోదరుడి కుమారుడు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి కుమార్తె అయిన హజ్రత్ అస్మాతో రజి హజ్రత్ జుబైర్ రజి వివాహం జరిగింది. అదే విధముగా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి మరొక కుమార్తె అయినా హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్హాతో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహం జరిగింది. ఇలా హజ్రత్ జుబైర్ రజి మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలు తోడల్లులు అయ్యారు. ఇలా హజ్రత్ జుబైర్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలు బంధువులైనారు. జుబైర్ రజి తన కుమారుడి వలన అబ్దుల్లాహ్ అని పిలిపించుకునే వారు, కాని జుబైర్ రజి తల్లి గారైన హజ్రత్ సఫియా తన సోదరుని పేరు ఆధారముగా జుబైర్ రజిను అబూ తాహిర్ అని పిలుచుకునేవారు, కాని జుబైర్ రజికు తన కుమారుడి వలన పిలిపించుకునే పేరు అబ్దుల్లాహ్‌నే కలిసి వచ్చింది, ఫలితముగా ఆ పేరుతోనే వారు ప్రాముఖ్యతను సంతరించుకున్నారు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఇస్లాం స్వీకరించిన తరువాత హజ్రత్ జుబైర్ రజి ఇస్లాంను స్వీకరించారు. ఇస్లాంను స్వీకరించిన వారిలో జుబైర్ రజి నాలుగవ లేదా ఐదవ వ్యక్తి. హజ్రత్ జుబైర్ రజి 12 సంవత్సరాల వయస్సులో ఇస్లాంను స్వీకరించారు. కొన్ని కథనాలలో 8 సంవత్సరాల వయస్సులో అని, మరికొన్ని కథనాలలో 16 సంవత్సరాల వయస్సులో ఇస్లాంను స్వీకరించారని పేర్కొనడం జరిగింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జీవితంలోనే స్వర్గపు శుభవార్తనిచ్చిన 10 మందిలో హజ్రత్ జుబైర్ రజి ఒకరు. హజ్రత్ ఉమర్ రజి తన మరణంనకు ముందు తన తరువాత ఖలీఫాను ఎన్నుకొనుటకు ఏర్పాటు చేసిన ఆరుగురు అనుచర సభ్యుల కమిటిలో హజ్రత్ జుబైర్ రజి ఒకరు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 2, పుట 307,

జుబైర్ బిన్ అవామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)(అల్ అసాబ ఫిత్తమీజ్ అస్సహాబ సంపుటి 2, పుట 457, జికర్ అస్మా అజ్జుబైర్ బిన్ అవామ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995) ( సీరతుస్సహాబ సంపుటి 2, పుట 67, జుబైర్ బిన్ అవామ్, దారుల్ ఇషాఅత్ కరాచి).

హజ్రత్ జుబైర్ రజి తండ్రి చనిపోయినందున వారి పిన్నాన నౌఫిల్ బిన్ ఖువైలద్ జుబైర్‌ను పెంచి పోషించాడు. తల్లిగారైన హజ్రత్ సఫియా, బాల్యంలో ఉన్నటు వంటి హజ్రత్ జుబైర్ రజిను కొట్టుతూ, తిడుతూ ఉండేది. వారి పిన్నాన్న అయినటు వంటి నౌఫిల్ హజ్రత్ సఫియాతో "పిల్లలను ఇలానే కొడుతారా! తిడుతారా! అతనిపై కోపం ఉన్నందుకే కొట్టుచున్నట్లుంది" అని సర్దిచెప్పగా, హజ్రత్ సఫియా ఈ పద్య రూపంలో సమాధానమిచ్చారు.

مَنْ قَالَ اِنِّیْ اُبْغِضُہٗ فَقَدْ کَذَبَ　　وَاِنَّمَا اَضْرِبُہٗ لِکَیْ یَلَبَ
وَیَھْزِمُ الْجَیْشَ وَیَأْتِیْ بِالسَّلْبِ　　وَلَایَکُنْ لِمَالِہٖ خَبْأً مُخَبْ
یَأْکُلُ فِی الْبَیْتِ مِنْ تَمْرٍ وَحُبٍّ

అనగా అతని పట్ల కోపముగా ఉన్నానని భావించేవారు అసత్యులు. అతడు ధైర్యవంతుడు కావాలనే, సైన్యాన్ని ఓడించాలనే, హతుల సామాగ్రిని తీసుకరావాలని, ఇంట్లో కూర్చొని తన సంపదను, ఖర్జూరములను తింటూ, తిరుగుతూ ఉండకూడదని, తన ధనాన్ని దాచుకొనువాడు కాకూడదనే ఉద్దేశంతోనే నేను కొడుతున్నాను. ( అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ సంపుటి 2, పుట 458, జికర్ అస్మా అజ్జుబైర్ బిన్ అవామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995).

మొత్తానికి ఇది వారి ఆలోచనా విధానం. ఆ ఆలోచన ప్రకారమే వారిని పెంచి పోషించడం జరిగింది. ఇది వారిని ధైర్యవంతులుగా తీర్చి దిద్దే విధానం. ఇదే ఉత్తమమైన విధానమని మనం ఖచ్చితముగా చెప్పలేము. ఇలా చేసినచో నమ్మకం తగ్గిపోవడాన్ని సాధారణముగా నేటి రోజులలో మనం చూస్తూనే ఉన్నాము. మొత్తానికి అల్లాహ్ తఆలా ఆ సమయంలో కొట్టిన, తిట్టిన వాటి దుష్ప్రభావాల నుండి వారిని కాపాడినాడు. తల్లి ప్రేమ చాలా గొప్పది. కేవలం కొట్టడమే కాకుండా ప్రేమిస్తుంది కూడ. తరువాత పరిణామాలను చూసినచో నిజానికి వారిలో ధైర్యం, శూరత్వం కల్గినట్లు తెలుస్తుంది. అవి ఎలా కల్గినాయో అల్లాహ్ తఆలాకే తెలియును. మొత్తానికి బాల్యంలో కొట్టడం వలన వారిలో ఎలాంటి కుంగుబాటు రాలేదు. ఒకవేళ ఇక్కడ ఎవరైన పరీక్షించుటకు కొట్టినా కూడ ఇక్కడి సామాజిక వేత్తలు వెంటనే పరుగెత్తుకుంటూ వస్తారు. వెంటనే పిల్లలను తమతో తీసుక వెళ్ళుతారు. కావున ఇక్కడ ఇలాంటి ప్రయోగాలు చేయకూడదు.

మొత్తానికి హజ్రత్ జుబైర్ రజి ఇస్లాంను స్వీకరించినప్పుడు వారిని ఇస్లాం నుండి దూరం చేసి తిరిగి అవిశ్వాసులలో కలుపుకోవడం కోసం వారి పిన్నాన్న వారిని ఒక చాపలో చుట్టి అందులో పొగ పెట్టేవాడు. కాని వారు మాత్రం ఇకపై నేను అవిశ్వాసులలో తిరిగి చేరను అని భీష్మించి కుర్చున్నారు.

(అల్ అసాబ ఫిత్తమీజ్ అస్సహాబ సంపుటి 2, పుట 457, జికర్ అస్మా అజ్జుబైర్ బిన్ అవామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఈ విషయాన్ని ఈ విధముగా తెలియజేశారు: జుబైర్ బిన్ అవామ్ ఒక ధైర్యవంతుడైన నవయువకుడు. ఇస్లాంకు విజయాలు చేకూరు సమయంలో వారు ఒక గొప్ప సైన్యాధికారిగా వ్యవహరించారు. వారి పిన్నాన్న కూడ వారిని చాలా బాధించేవాడు. అతనికి ఊపిరి ఆడకుండా చేయుటకు వారిని చాపలో చుట్టి దాని క్రింది నుండి పొగ పెట్టేవాడు. ఇలా ఇట్లనేవాడు. ఇప్పటికైనా నువ్వు ఇస్లాంను వీడుతావా లేదా? కాని వారీ బాధలను భరిస్తు సమాధానముగా ఇట్లనేవారు. నేను సత్యమును గుర్తించిన తర్వాత ఇక దానిని నిరాకరించలేను.

(దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 196, 197).

హిష్షామ్ బిన్ ఉర్వహ్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఇలా ఉల్లేఖించారు: జుబైర్ రజి బాల్యంలో ఉన్నప్పుడు మక్కాకు చెందిన ఒక వ్యక్తి వారితో తగాద పడ్డాడు. బహుశా అతడు కఠినముగా వ్యవహరించ వచ్చును. జుబైర్ బాలుడు, కాని అతడు పెద్ద వ్యక్తి. మొత్తానికి ఆ తగాదలో జుబైర్ అతని చేతిని విరగ్గొట్టి అతణ్ణి తీవ్రంగా గాయపర్చిరి. మొత్తానికి ఆ వ్యక్తిని ఒక వాహనంపై పడుకో బెట్టి హజ్రత్ సఫియా వద్దకు తీసుకొని వచ్చారు. నీ కొడుకు ఇతనిని ఈ విధముగా గాయపర్చినాడని ఆమెకు చూపించారు. అందుకు హజ్రత్ సఫియా ఇతనికి ఏమైంది? అని ప్రశ్నించిరి. అందుకు ప్రజలు జుబైర్ అతనితో తగాద పడ్డాడు అని తెలిపారు కాని తప్పు ఎవరిది? అనే విషయాన్ని మాత్రం చెప్పలేదు. కాని హజ్రత్ సఫియా హజ్రత్ జుబైర్ ధైర్యంపై ఈ క్రింది పద్యమును చదివి వినిపించిరి.

کَیْفَ رَأَیْتَ زُبَیْرًا　　أَأَقِطًا حَسِبْتَہٗ اَمْ تَمْرًا
اَمْ مُشْمَعِلًّا صُقُرًا

అనగా మీరు జుబైర్‌ను ఏమి అనుకున్నారు?. ఇతనిని పనీరు, ఖర్జూరముగా భావించారా?. మీకు ఇష్టం వచ్చినట్లు చేయడానికి లేదా ఇతనిని త్రొక్కిపడవేయడానికి. ఇతడు వేగంగా దాడి చేయగలడు. ఇతడు వేగంగా దాఢి చేయుటను మీరు చూసి ఉండవచ్చును. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 74-75, జుబైర్ బిన్ అవామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

హజ్రత్ జుబైర్ రజి ఎబిసీనియా వైపు రెండు సార్లు ప్రస్థానం చేశారు. ఆ తరువాత ప్రస్థానం చేసి మదీనా చేరుకున్నప్పుడు వారు మున్జిర్ రజి బిన్ ముహమ్మద్ రజి గృహంలో బస చేశారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 75, జుబైర్ బిన్ అవామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ జుబైర్ రజి గారి శ్రీమతి అయినా హజ్రత్ అస్మా రజియల్లాహ్ తాలా అన్హా ఈ విధముగా ఉల్లేఖించారు: నేను మక్కా నుండి ప్రస్థానం చేస్తూ మదీనాకు బయలు దేరునప్పుడు నేను గర్భవతిని. మరల వారిట్లు తెలిపారు: నేను ఖుబాలో బస చేశాను. అక్కడే అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రజి జన్మించాడు. ఆ తరువాత నేను ఆ బాలుడిని తీసుకొని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాను. హుజూర్ (స) ఆ బాలుడిని తమ ఒడిలోకి తీసుకున్నారు. ఆ తరువాత వారు ఒక ఖర్జూరమును తెప్పించి దానిని మెత్తగా నమిలారు. ఆపై ఆ ఖర్జూర రసాన్ని ఆ బాలుడి నోటిలో పోసారు. అలా మొట్ట మొదట ఆ బాలుడి కడుపులోకి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమిలిన శుభప్రదమైన ఖర్జూరపు రసం వెళ్ళగా, ఆ తరువాత ఆ మెత్తటి ఖర్జూరమును కూడ ఆ బాలుడి నోటిలో పెట్టి అతని ఉజ్వల భవిష్యత్తుకై దుఆ చేశారు. ఆ బాలుడు ఇస్లాంలో జన్మించిన మొదటి బాలుడు.

(సహి బుఖారి, కితాబుల్ మనాఖిబుల్ అన్సార్, బాబ్ హిజ్రత్ న్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం వ అన్హాబిహి ఇలల్ మదీనతు, హదీస్ 3909).

సహి ముస్లిం కథనము ద్వారా తెలియున దేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అస్మా గారి కుమారుడికి అబ్దుల్లాహ్ అని నామకరణం చేశారు. ఆ బాలుడు ఏడు, ఎనిమిది సంవత్సరాలకు చేరుకున్నప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేయుటకు వచ్చాడు. ఆ బాలుడి తండ్రి అయిన హజ్రత్ జుబైర్ వెళ్ళి బైఅత్ చేసిరమ్మని ఆదేశించారు. ఆ బాలుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు రావడంను చూసి హుజూర్ (స) చిరునవ్వు నవ్వి, అతని బైఅత్ తీసుకున్నారు.

(సహి ముస్లిం, కితాబుల్ ఆదాబ్, బాబ్ ఇస్తజాబు తహనీకుల్ మౌలూదూ ఇందల్ విలాదతి....... హదీస్ 2146)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ఉన్నప్పుడు ఈ ముహాజిర్ల మధ్య కూడ సోదర బంధమును ఏర్పాటు చేసినారు. ఈ క్రమంలోనే హజ్రత్ జుబైర్ రజి మరియు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజిలను సోదరులుగా చేసినారు. కాని మదీనా ప్రస్థానం తరువాత ముహాజిర్లకు మరియు అన్సార్‌ల మధ్య సోదర భావంను నెకొల్పినప్పుడు హజ్రత్ సల్మా బిన్ సులామా రజి హజ్రత్ జుబైర్ గారి ధార్మిక సోదరుడయ్యెను. (ఉసదుల్ ఘాభా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 2, పుట 307, జుబైర్ బిన్ అవామ్, దారుల్

కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

తమ కుమారులు కూడ అమరులు కావాలనే ఉద్దేశంతో హజ్రత్ జుబైర్ రజి తన కుమారులకు అమరులైన అనుచరుల పేర్లను పెట్టడం జరిగింది. అబ్దుల్లాహ్‌కు అబ్దుల్లాహ్ బిన్ జహష్ రజి, మున్జిర్‌కు మున్జిర్ బిన్ అమర్ రజి, ఉర్వాహ్‌కు ఉర్వాహ్ బిన్ మస్‌వూద్ రజి, హంజాకు హంజా బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రజి, జాఫర్‌కు జాఫర్ బిన్ అబూ తాలిబ్ రజి, ముస్‌అబ్‌కు ముస్‌అబ్ బిన్ ఉమైర్ రజి, ఉబైదహ్‌కు ఉబైదహ్ బిన్ హారిస్ రజి, ఖాలిద్‌కు ఖాలిద్ బిన్ సయీద్ రజి, అమర్‌కు అమర్ బిన్ సయీద్ రజి అని నామకరణం చేశారు. హజ్రత్ అమర్ బిన్ సయీద్ యర్మూక్ యుద్ధంలో అమరులైనారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట ఎ74, జుబైర్ బిన్ అవామ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

ఇలా పేర్లు పెట్టడం ఎంత వరకు సరైనది అనే విషయం అల్లాహ్‌కు బాగుగా తెలుసు. హజ్రత్ అబ్దుల్లాహ్ వంటి కొంత మంది కుమారుల జననంను చూసినచో సబబే అనిపిస్తుంది, కాని అబ్దుల్లాహ్ కంటే ముందు జన్మించిన కుమారులు ఏ సంవత్సరములో జన్మించారనే విషయం మరియు అప్పటి వరకు వీరు ఆ పేర్లు గల అనుచరులు అమరులైనారా? లేదా? అనే విషయం కూడ అల్లాహ్ తాలాకే బాగుగా తెలియును. మొత్తానికి ఆ మహోన్నతుల పేర్లను మాత్రం వారు తమ పిల్లలకు పెట్టారు.

ఉర్వాహ్ బిన్ జుబైర్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ జుబైర్ రజి చాలా పొడుగ్గా ఉండేవారు, వారు వాహనంపై కూర్చున్నచో వారి కాళ్ళు నేలకు తగిలేవి. (అల్ అసాబ ఫిత్తమీజ్ అస్సహాబ సంపుటి 2, పుట 458, జికర్ అస్మా జుబైర్ జుబైర్ బిన్ అవామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రజి ఇలా తెల్పినారు: నేను మా తండ్రి అనగా హజ్రత్ జుబైర్ రజి గారితో నేను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి మరియు ఇతర అనుచరుల నుండి అనేక హదీసులు వింటాను. వారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధారము చేసుకొని చాలా హదీస్‌లు తెలిపేవారు. మరి మీరు నాకు ఎందుకు అలా వినిపించడం లేదు అని ప్రశ్నించగా, అందుకు హజ్రత్ జుబైర్ రజి "నేను ఇస్లాంను స్వీకరించిన నాటి నుండి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నేను క్షణం కోసం కూడ విడిపోలేదు. కాని ఒకసారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ ఎవరైన నేను చెప్పినాను అని నా పేరుతో అబద్ధపు కథనాలు చెప్పినచో అతడు నరకంలో పడవేయబడును అని తెల్పుచుండగా నేను విన్నాను" అని సమాధానమిచ్చారు. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 1, పుట 451, ముసన్నిద్ జుబైర్ బిన్ అవామ్ రజి హదీస్ 1413, ఆలములం కుతుబ్ బెహ్రూత్ 1998).

దీని అర్థం ఇతర అనుచరులందరు అసత్య కథనాలు తెల్పుచున్నారని కాదు. కాని తమను తాము జాగ్రత్త పర్చుకున్నారు. అలా కొందరు ఉద్దేశపూర్వకముగా కల్పితాలు కల్పించారు. అందుకే పొరపాటున కూడ నా వల్ల తప్పు జరుగకూడదు, నేను శిక్షించబడకూడదని జాగ్రత్త పడుచున్నాను అని సమాధానం చెప్పారు. అలా వారు జాగ్రత్త పడేవారు.

హజ్రత్ సయీద్ బిన్ ముసయ్యిబ్ రజి ఇలా ఉల్లేఖించారు: దైవ మార్గములో ఖడ్గమును తన ఒరలో నుండి బయటికి తీసిన మొదటి వ్యక్తి హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజియే. ఒకసారి హజ్రత్ జుబైర్ రజి మక్కాలోని మతాబిఖ్ అనే లోయలో విశ్రాంతి తీసుకుంటుండగా, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చినారనే కేకలు ఒక్కసారిగా వినిపించాయి. వెంటనే వారు తమ ఖడ్గమును ఒరలో నుండి బయటికి తీస్తు తమ గృహము అనగా మతాబిఖ్ నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విశ్రాంతి తీసుకుంటున్న వైపు పరుగులు తీసారు. అంతలోనే మార్గ మధ్యలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చూసి జుబైర్ రజి ఆగుము ఏమైంది?, జుబైర్ రజి ఆగుము ఏమైంది? అని ఆపుటకు ప్రయత్నించారు. అప్పుడు జుబైర్ రజి "మిమ్ములను హతమార్చినట్లు ఒకరి కేకలు వినిపించాయి అందుకే పరుగెత్తుచున్నాను" అని సమాధానమిచ్చారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ నన్ను హతమార్చినచో నీవు ఏమి చేయగలవు? అని ప్రశ్నించారు. అప్పుడు జుబైర్ "దేవుని ప్రమాణం! నేను మక్కా వారందరిని హతమార్చుతాను" అని సమాధానమిచ్చారు. ఆ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి కొరకు ప్రత్యేకించి దుఆలు చేశారు. మరొక కథనములో రసూలుల్లాహ్ వారి ఖడ్గము కొరకు కూడ దుఆ చేసినారని గలదు.

హజ్రత్ సయీద్ బిన్ ముసయ్యిబ్ రజి మరల ఇలా తెలిపారు: వారి కొరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలు చేశారు. ఆ దుఆలను అల్లాహ్ తఆలా వృధా చేయడని నేను భావిస్తున్నాను. (కితాబుల్ ఫజాయిలు స్సహాబ లి ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 2, పుట 733, ఫజాయిల్ జుబైర్ బిన్ అవామ్ దారుల్ ఉలూమ్ అత్తబాఅత్ వన్నషర్ సౌదియత్ 1983) (అలం ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 2, పుట 512, జుబైర్ బిన్ అవామ్ దారుల్ జీల్, బెహ్రూత్ 1992) ( ముఅజముల్ బల్దాన్, సంపుటి 5, పుట 171, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

హజ్రత్ జుబైర్ రజి బదర్ మరియు ఉహద్ యుద్ధాలతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు పాల్గొన్నారు. ఉహద్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట నిలకడగానే ఉన్నారు. హుజూర్‌తో మరణంపై బైఅత్ చేశారు. మక్కా విజయ సందర్భములో ముహాజిర్ల యొక్క మూడు పతాకాలలో ఒక పతాకం హజ్రత్ జుబైర్ రజి చేతిలో ఉండెను. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 77, జుబైర్ బిన్ అవామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

బదర్ యుద్ధ సమయంలో కేవలం ఇద్దరు మాత్రమే గుర్రపు సవారీలు కలిగి ఉండగా, వారిలో హజ్రత్ జుబైర్ రజి ఒకరు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 76, జుబైర్ బిన్ అవామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

హజ్రత్ ఉర్వాహ్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ జుబైర్ రజి శరీరంపై ఖడ్గపు మూడు లోతైన గాయాలు ఉన్నాయి. వాటిలో రెండు గాయాలు పెద్దవి. అందులో నేను నా వ్రేళ్ళను వేసేవాడిని. వాటిలో రెండు గాయములు బదర్ యుద్ధంలో కాగా, మూడవది యర్మూక్ యుద్ధంలో ఏర్పడింది. (అల్ అసాబ ఫిత్తమీజ్ స్సహాబ సంపుటి 2, పుట 459, జికర్ అస్మా జుబైర్, జుబైర్ బిన్ అవామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995)

మూసా బిన్ ముహమ్మద్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు: హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి గంధము మరియు పసుపు రంగుల సమేళ్ళనపు తలపాగ ధరించడం వలన త్వరగా గుర్తించబడేవారు. బదర్ యుద్ధంలో కూడ హజ్రత్ జుబైర్ రజి పసుపు రంగుగల తలపాగనే తలకు ధరించారు. వారిని చూసి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవదూతలు కూడ జుబైర్ రజి పోలినట్లుగానే అవతరించారు అని తెల్పినారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 76, జుబైర్ బిన్ అవామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

అనగా సహాయ సహకారముల కొరకు అల్లాహ్ తఆలా పంపిన వారు కూడ అలాంటి రంగు తలపాగనే ధరించి యుద్ధం చేయుచున్నారు.

హిష్షామ్ బిన్ ఉర్వాహ్ తన తండ్రి ఆధారముగా ఈ విధమగా తెల్పుచున్నారు. హజ్రత్ జుబైర్ రజి ఇలా తెల్పినారు: బదర్ యుద్ధం రోజున ఉబైదహ్ బిన్ సయీద్‌తో నేను తలపడ్డాను. అతడు శరీరం నిండా కవచంను ధరించి వచ్చాడు, కేవలం కన్నులు మాత్రమే కనిపిస్తున్నాయి. అతనిని అబూ జాతుల్ కర్ష్ అని కూడ పిలుస్తారు. నేనే అబూ జాతుల్ కర్ష్‌ను అని అతడే స్వయముగా పరిచయం చేసుకున్నాడు. అతని పేరు వినగానే నేను వేగంగా ఒక భర్చితో అతనిపై దాడి చేశాను. అతని కన్నులను గాయపర్చగా అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరల హిష్షామ్ ఇలా తెలిపారు. హజ్రత్ జుబైర్ రజి తన కాళ్ళను అతనిపై పెట్టి బలంగా ఆ భర్చిని అతని శరీరం నుండి బయటికి లాగగా దాని రెండు కొనలు వంగి ఉన్నాయి అని జుబైర్ రజి పలికినట్లు నాకు ఒకరు తెలిపారు. అంత బలంగా అతనిపై దాడి చేశారు. మరల ఉర్వహ్ ఇలా అన్నారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి

వసల్లం ఆ భర్చిని హజ్రత్ జుబైర్ రజి నుండి తెప్పించుకున్నారు. హజ్రత్ జుబైర్ రజి హుజూర్ (స)కు ఆ భర్చిని ఇచ్చారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినప్పుడు ఆ భర్చిని మరల జుబైర్ రజి తిరిగి తీసుకున్నారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి ఆ భర్చిని అడుగగా, హజ్రత్ జుబైర్ రజి ఆ భర్చిని వారికి ఇచ్చారు. హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందినప్పుడు ఆ భర్చిని మరల జుబైర్ రజి తీసుకున్నారు. కాని హజ్రత్ ఉమర్ రజి అడుగగా వారికి ఇచ్చారు. మరల హజ్రత్ ఉమర్ రజి మృతి చెందినప్పుడు ఆ భర్చిని హజ్రత్ జుబైర్ రజి తిరిగి తీసుకున్నారు కాని హజ్రత్ ఉస్మాన్ రజి ఆ భర్చిని అడిగి తీసుకున్నారు. హజ్రత్ ఉస్మాన్ రజి అమరులైనప్పుడు ఆ భర్చి హజ్రత్ అలీ రజి కుటుంబీకుల వద్దకు చేరింది. ఆ తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రజి ఆ భర్చిని తీసుకున్నారు. అలా ఆ భర్చి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రజి అమరత్వం పొందు వరకు వారి వద్దనే ఉండి పోయింది.

(సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ 12, హదీస్ 3998)

హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి ఇలా తెల్పినారు: ఉహద్ యుద్ధం రోజున నా కొరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ తల్లిదండ్రులను గుర్తు చేసుకున్నారు. అనగా హుజూర్ (స) నా తల్లి దండ్రులు నీ కోసం అంకితమగుదురు గాకా!. అని అన్నారు. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 1, పుట 450, ముసన్నిద్ జుబైర్ బిన్ అవామ్, హదీస్ 1408, ఆలిముల్ కుతుబ్, బెహ్రూత్ 1998).

హజ్రత్ జుబైర్ రజి ఇలా తెల్పినారు: ఉహద్ యుద్ధం రోజున ఒక మహిళ ఎంతో వడివడిగా ఎదురుగా రావడం కనిపించింది. అలాగే వచ్చినచో మృతుల శవాలను చూసేది. ఆ మహిళ అలా ఆ శవాలను చూడడానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇష్టపడ కుండిరి. ఎందుకనగా శవాలు చాలా దీన స్థితిలో ఉన్నాయి. మృతుల అవయవాలు కోయబడ్డాయి. అందుకే ఆ మహిళను అక్కడే నిలుపుము, అక్కడే నిలుపుము అని ఆదేశించారు. హజ్రత్ జుబైర్ రజి ఇలా తెల్పినారు. ఆ మహిళ నా తల్లి అయిన సఫియా అని నేను గుర్తించాను. అందుకే నేను పరుగెత్తుకుంటూ వారు శవాల వద్దకు రావడానికి ముందే నేను వారి వద్దకు చేరుకున్నాను. వారు నన్ను చూసి నా చాతిపై చెయ్యి వేసి నన్ను ప్రక్కకు త్రోసి వేసారు. ఆమె చాలా బలమైన మహిళ. నేను నీతో మాట్లాడడానికి గాని, నీవు చెప్పింది వినడానికి గాని రాలేదు. ప్రక్కకు తప్పుకొనుము అని నన్ను హెచ్చరించింది. అప్పుడు నేను మిమ్ములను శవాల వద్దకు రాకుండా చూడాలని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీతో ప్రమాణం తీసుకున్నారు అని చెప్పాను. ఈ మాట వినగానే ఆమె అక్కడే నిలబడి పోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పేరు వినగానే నిలబడి పోయారు. ఆపై తన వద్ద ఉన్నటు వంటి రెండు వస్త్రాలను తీసి ఇస్తూ "ఈ రెండు వస్త్రాలు నేను నా సోదరుడైన హంజా రజి కొరకు తీసుకొనివచ్చాను. వారు అమరులైన విషయం నాకు తెలిసింది. కావున వారిని ఈ వస్త్రాలలోనే సమాధి చేయండి" అని విన్నవించుకున్నారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ సఫియా రజి "నా సోదరుడి శవాన్ని అవమానించారనే విషయము నాకు తెలిసినది. ఇది దైవ మార్గంలోనే జరిగింది. దైవ మార్గంలో నా సోదరుడికి జరిగిన విషయంలో మేము ఎందుకు చింతిస్తాము. ఇన్నా అల్లాహ్ నిశ్చయముగా సహనంను పాటించెదను. ఆపై ప్రతి ఫలమును కూడ అల్లాహ్ నుండే కోరుకుంటాను" అని తెలిపారు. హజ్రత్ జుబైర్ రజి తల్లి విన్నపమును హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో వినిపించారు. అప్పుడు హుజూర్ (స) హజ్రత్ సఫియాను తన సోదరుడి మృతదేహాన్ని చూచుటకు అనుమతించారు. హజ్రత్ సఫియా ముందుకు వెళ్ళి తన సోదరుడి శవాన్ని చూసి, ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ అని పఠించి, వారి క్షమాపణ కొరకు దుఆ చేశారు. ఆ తరువాత హుజూర్ (స) హజ్రత్ హంజాను సమాధి చేయమని ఆదేశించారు. మరల కథకుడు ఇలా తెలిపెను: మేము హజ్రత్ హంజా రజిను ఆ రెండు వస్త్రాలలో సమాధి చేయుచుండగా, వారి ప్రక్కనే ఒక అన్సారి అనుచరుడు అమరుడై కనిపించాడు. హజ్రత్ హంజా రజి శవముతో వ్యవహరించి నట్లుగానే ఆ అన్సారి అనుచరుడితో కూడ వ్యవహరించడం జరిగింది. కావున అలాంటి పరిస్థితులలో హజ్రత్ హంజా రజిను రెండు వస్త్రాలలో సమాధి చేయుట మరియు ఆ అన్సారి అనుచరుడి సమాధికి ఎలాంటి వస్త్రాలు లేకపోవడం మాకు సిగ్గుగా అనిపించింది. అందుకే మేము ఒక వస్త్రములో హజ్రత్ హంజా రజిను మరొక వస్త్రములో ఆ అన్సారి అనుచరుడిని సమాధి చేయాలని నిర్ణయించు కున్నాము. పరిశీలించి చూడగా వారిలో ఒకరు చాలా పొడుగ్గా ఉన్నట్లు తెలిసింది. అందుకే మేము చిట్టీలు వేసి వస్త్రాలను వారికి కేటాయించాము. అయినా కూడ వారికి ఆ వస్త్రాలు సరిపడక పోవడంతో గడ్డి వేసి వారిని సమాధి చేశాము. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 1, పుట 452, ముసన్నిద్ జుబైర్ బిన్ అవామ్, కథనము 1418, ఆలముల్ కుతుబ్ బెహ్రూత్ 1998) (అస్సీరతున్నబవియ్యతూ లి ఇబ్నే హష్షామ్, సంపుటి 2, పుట 97, సఫియా వ హుజ్నుహా అలా హంజ షిర్కతు మక్తబత వ మత్బూఅత్ ముస్తఫల్ బారి బిమిసర్ 1955) (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 10, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు: ఖందఖ్ యుద్ధం రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ఖురైజ వారి సమాచారాన్ని తీసుకొని వచ్చేవారు ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ జుబైర్ రజి నేను ఉన్నానని సమాధానమిచ్చారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఎవరైనా నాకు బనూ ఖురైజ వారి సమాచారాన్ని తీసుకొని వచ్చేవారు ఉన్నారా? అని ప్రశ్నించిరి. అందుకు హజ్రత్ జుబైర్ రజి మరల నేను ఉన్నానని సమాధానమిచ్చారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడవ సారి బనూ ఖురైజ వారి సమాచారాన్ని తీసుకొని వచ్చేవారు ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించారు. అప్పుడు కూడ హజ్రత్ జుబైర్ రజి నేను ఉన్నానని సమాధానం ఇచ్చారు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "ప్రతి ప్రవక్తకు ఒక అనుకరుడు ఉంటాడు. నా అనుకరుడు మాత్రము జుబైర్ రజి" అని తెలిపారు.

ఒక వ్యక్తి నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరుడి కుమారుడను అని చెప్పుకొను చుండగా నేను విన్నాను అని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి తెల్పినారు. అప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఒక వేళ నీవు హజ్రత్ జుబైర్ రజి సంతానానికి చెందినచో నీవు చెప్పునది సరైనదే, అలా కానిచో నీవు చెప్పునది అసత్యం అని అతనికి తెలిపెను. వివరణ అడిగి తెలుసుకోగా హజ్రత్ జుబైర్ రజి కాకుండా మరొక అనుకరుడు కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఉన్నాడనే విషయం తెలిసింది. అందుకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి మాత్రం మరొకరు ఉన్నట్లు నాకు తెలియదని చెప్పారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 78, జుబైర్ బిన్ అవామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రజి ఇలా ఉల్లేఖించారు: అహ్జాబ్ యుద్ధము రోజున నన్ను మరియు ఉమర్ బిన్ అబీ సల్మాను మహిళల సంరక్షణ కోసం నియమించడం జరిగింది. నేను ఆ సమయంలో అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించుచుండగా మా తండ్రి గారైన హజ్రత్ జుబైర్ రజి తన గుర్రంపై స్వారి చేస్తూ బనూ ఖురైజ వారి వద్దకు రెండు మూడు సార్లు వెళ్ళి రావడంను నేను చూశాను. వారు తిరిగి వచ్చాక ఓ నా తండ్రి! నేను నిన్ను గుర్రంపై అటు ఇటు తిరుగుచుండగా చూశాను ఏం జరిగింది? అని ప్రశ్నించగా, అందుకు జుబైర్ రజి కుమారా! నీవు నిజముగా నేను అటు ఇటు తిరుగు చుండగా నన్ను చూశావా? అని అడిగారు. అందుకు నేను చూశాను అని సమాధాన మిచ్చాను. అప్పుడు హజ్రత్ జుబైర్ రజి "బనూ ఖురైజా వద్దకు ఎవరు వెళ్ళెదరు? వారిని గూర్చి ఎవరు సమాచారంను తీసుకవచ్చెదరు" అని హుజూర్ (స) కోరగా నేను వారి వైపు వెళ్ళాను. వారి సమాచారాన్ని తీసుకవచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేయగా హుజూర్ (స) వారి తల్లిదండ్రులను నా కొరకు గుర్తు చేసుకున్నారు. అనగా నా తల్లిదండ్రులు నీ కొరకు అంకితం అగుదురు గాకా! అని అన్నట్లు తెల్పినారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్, అస్హాబు న్నబీయ్యు సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ మనాకిబ్ జుబైర్ బిన్ అవామ్, హదీస్ 3720).

ఖైబర్ యుద్ధంలో యూదుల ప్రముఖ నాయకుడు మర్హబ్ హజ్రత్

ముహమ్మద్ బిన్ మస్లమా రజి చేతిలో హతమైనాడు. అప్పుడు మర్‌హబ్ సోదరుడు యాసిర్ యుద్ధ మైదానంలోకి వచ్చి మన్ యుబారిజ్ అనగా నాతో ఎవరు పోటి పడుదురు?అని గట్టిగా అరిచాడు. హజ్రత్ జుబైర్ రజి అతనితో పోరాడుటకు ముందుకు వెళ్ళారు. అప్పుడు హజ్రత్ సఫియా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఓ రసూలుల్లాహ్! ఈ రోజు నా కుమారుడు అమరుడవుతాడు అని నాకు అనిపిస్తుంది అని తన అభిప్రాయమును తెలుపగా, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం లేదు లేదు ఈ రోజు నీ కుమారుడు అతనిని వధించును అని తెల్పినారు. హజ్రత్ జుబైర్ రజి యాసిర్‌తో పోటి పడుటకు వెళ్ళగా ఆ పోటీలో యాసిర్ హతుడయ్యెను. (సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హిష్షామ్, సంపుటి 2, పుట 334, ముక్తల్ యాసిరన అఖి మర్‌హబ్ షిర్కత్, మక్తబతు వ మత్‌బూఅత్ ముస్తఫా బిమిసర్ 1955).

హజ్రత్ హాతిబ్ బిన్ బల్తఅహ్ ఒక మహిళ ద్వారా మక్కా అవిశ్వాసులకు ఒక రాజ రహస్యంను పంపుచూ వ్రాసి పంపిన లేఖను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశంతో తీసుకొని వచ్చిన ముగ్గురు వ్యక్తులలో హజ్రత్ జుబైర్ రజి కూడ ఒకరు. ఇందుకు చెందిన వివరణ గతంలోనే ప్రస్తావించడం జరిగింది కాని ఇక్కడ కూడ కొంత మేరకు తెలియ పర్చెదను.

హజ్రత్ అలీ రజి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను, హజ్రత్ జుబైర్ రజి మరియు హజ్రత్ మిఖ్దాద్ రజి లను ఒక ప్రాంతానికి పంపుచూ "మీరు రౌజాయే ఖాఖ్ అనే ప్రాంతానికి చేరుకొనగా మీకు ఒక మహిళ కనబడుతుంది. ఆమె వద్ద ఒక లేఖ ఉన్నది. మీరు ఆ లేఖను తీసుకొని తిరిగి రాగలరు" అని సూచించారు. కావున మేము రౌజాయే ఖాఖ్‌కు బయలు దేరాము. ఆ ప్రాంతము మక్కా మరియు మదీనాల మధ్యలో ఉంటుంది. మేము అక్కడికి చేరుకోగా అక్కడ మాకు ఒక మహిళ కనబడింది. అప్పుడు మేము ఆ మహిళతో నీ వద్ద ఉన్నటు వంటి ఆ లేఖను మాకు ఇవ్వుము అని కోరగా ఆ మహిళ నా వద్ద ఎలాంటి లేఖ లేదు అని సమాధానం ఇచ్చినది. అందుకు మేము నీవే స్వయముగా ఇచ్చినచో మంచిది. లేనిచో నీ పట్ల కఠినముగా వ్యవహరించెదము అయినా విననిచో నీ బట్టలు కూడ విప్పించెదము, లేఖ కోసం ఏమైన చేయదుము అని భయపెట్టగా, ఆ మహిళ తప్పదని గ్రహించి తన వెంట్రుకలలో నుండి ఆ లేఖను తీసి మాకు ఇచ్చింది. మేము ఆ లేఖను తీసుకొని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోగా, హుజూర్ (స) ఆ లేఖను తెరిచి చూశారు. హజ్రత్ హాతిబ్ బిన్ అబి బల్తఅహ్ రజి మక్కాకు చెందిన అవిశ్వాసులకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకున్న ఒక నిర్ణయము గూర్చి ఆ లేఖలో తెలియజేశారు. హాతిబ్ నీవు చేసిన ఈ పని ఏమిటి? అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించగా, వారు ఓ రసూలుల్లాహ్! నా విషయంలో మీరు తొందర పడకండి, నాకు ఖురైష్‌లతో ఎలాంటి సంబంధము లేదు. కాని వారు మక్కాలో నా ఆస్తులను కాపాడుతున్నందున నేను వారికి ఈ సమాచారాన్ని అందించి వారికి ఒక ఉపకారం చేయాలని భావించాను. ఈ పనిని నేను అవిశ్వాసుడిగా లేదా మార్గ భ్రష్టుడిగానో, లేకా ఇస్లాంను స్వీకరించిన తరువాత ఇస్లాంను వదిలివేసినందుకు గానో చేయలేదు. కేవలం వారు నాకు చేసిన సహాయానికి ఉపకార భావంతో చేశాను అని సమాధానమిచ్చారు. హాతిబ్ సమాధానం విన్న తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇతడు చెప్పునది సత్యమే అని బలపర్చారు. హజ్రత్ బల్తఅహ్ సత్యం పలికాడని చెప్పారు. ఆ సమయంలో హజ్రత్ ఉమర్‌రజి కు చాలా కోపం వచ్చింది. ఆ కోపంలో హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఈ దాంబికుడి తల నరుకుటకు అనుమతి నివ్వగలరని కోరినారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అనుచరుడు బదర్ యుద్ధంలో పాల్గొన్నాడు. అల్లాహ్ తఆలా బదర్ అనుచరులను ఆకాశం నుండి త్రొంగి చూశాడు. ఆపై మీ వలన జరిగిన పొరపాట్లను క్షమించి వేశాను అని తెల్పినాడు. ఆ విషయం నీకేం తెలుసు అని వారించారు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 1, పుట 251, ముసన్నిద్ అలీ బిన్ అబూతాలిబ్, హదీస్ 600, ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998) ( ఫ్రాంగ్ సీరత్ రచయిత సయ్యద్ ఫజలుర్రహ్మాన్ పుట 136).

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాను జయించి నప్పుడు హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి హుజూర్ (స)కు ఎడమ వైపున ఉన్నటు వంటి సైన్యానికి మరియు హజ్రత్ మిఖ్దాద్ బిన్ అస్వద్ రజి కుడి వైపున ఉన్నటు వంటి సైన్యానికి నాయకులుగా వ్యవహరించారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో విజయవంతముగా ప్రవేశించినప్పుడు ప్రజలు శాంతియుతముగా ఉన్నారు. ఆ ఇరువురు నాయకులు అనగా హజ్రత్ జుబైర్ రజి మరియు హజ్రత్ మిఖ్దాద్ రజి తమ తమ గుర్రాలపై వచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నిలబడ్డారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ముఖాలపై ఉన్న దూళి, దుమ్మును తమ దుప్పటితో తూడ్చినారు. ఆపై ఇలా ఆదేశించారు. ఈ రోజు గుర్రపు సైనికులకు రెండు భాగాలు, సామాన్యులకు ఒక భాగం అని నిర్ణయించాను. ఎవరైతే వీరి ఇరువురికి తక్కువ భాగంను ఇచ్చెదరో వారికి అల్లాహ్ కూడ తక్కువ భాగమునే ఇచ్చును. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 77, జుబైర్ బిన్ అవామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

హజ్రత్ జుబైర్ రజి కు చెందిన ఒక ఘటనను గూర్చి తెల్పుచూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఇలా తెల్పినారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చేతి కర్రతో హుబుల్ అనే విగ్రహాన్ని కొట్టగా అది క్రింద పడి పగిలి పోయింది. ఆ సందర్భములో అబూ సుఫ్యాన్‌ను చూస్తూ హజ్రత్ జుబైర్ రజి చిరునవ్వు చిందించారు. ఆపై ఇలా అన్నారు. అబూసుఫ్యాన్ నీకు గుర్తున్నదా! ఉహద్ రోజున ముసల్మానులు గాయాలతో బాధపడుచూ ఒక వైపు కూర్చుకొని ఉండగా మీరు గర్వముతో ఉ'లు హుబుల్ ఉ'లు హుబుల్ అని అనగా హుబుల్ గొప్పది, హుబుల్ వైభవమైనది అని నినాదించారు కదా, మీ దృష్టిలో హుబులే ఉహద్ రోజున మీకు విజయాన్ని చేకూర్చిన దైనచో ఈ రోజు చూడుము అది ముక్కలు ముక్కలై మీ ముందు క్రిందపడి యున్నది అని అన్నారు. అందుకు అబూసుఫ్యాన్ జుబైర్ రజి ఆ విషయాలను వదిలి వేయుము. ఒకవేళ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని కన్న మరొక దేవుడు ఉన్నచో ఈ రోజు మేము చూస్తున్న దృశ్యం ఎన్నడు చూసే వారము కాదు. కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుడే నిజమైన దేవుడనే విషయం మాకు అర్థమైంది అని సమాధాన మిచ్చాడు. (సేకరణ: దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 20, పుట 346-347)

హునైన్ యుద్ధం రోజున హువాజన్ అనే వర్గీయులు ఊహించిన దాని కంటే ఎన్నో రెట్లు ఎక్కువగా విల్లు యుద్ధం చేశారు. పైగా ఆ రోజు రెండు వేల మంది నూతన ముస్లింలు సైనికులుగా పాల్గొన్నప్పటికి కూడ ఆ దాడిని తట్టుకోలేక చెల్లాచెదురైనారు. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరే యుద్ధ మైదానంలో నిలకడగా ఉన్నారు. హజ్రత్ అబ్బాస్ రజి

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: Darga sb, jamat AhmadiyyaVizag (A.P)

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)

హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సవారి ముకుత్రాడును పట్టుకొని ఉన్నారు. అవిశ్వాసుల నాయకుడైన మాలిక్ బిన్ ఔఫ్ ఒక లోయలో గుర్రపు సైన్యంతో వేచి ఉన్నాడు. అంతలోనే అతడు గుర్రపు సైన్యంతో కూడిన ఒక బృందం యుద్ధమైదానంలోకి రావడాన్ని చూసి వీరు ఎవరు అని ప్రశ్నించగా, అతని తోటి వారు ఈ సైనికులు తమ గుర్రపు రెండు చెవుల మధ్యలో భర్చిలను పెట్టుకొని వస్తున్నారు అని సమాధానము ఇవ్వగా, మాలిక్ బిన్ ఔఫ్ వీరు బనూ సులైమ్ తెగకు చెందిన వారు, వీరి వలన మీకు ఎలాంటి ప్రమాదం లేదు అని తెల్పి లోయకు మరో వైపు ముందకు కదిలారు. ఇంతలోనే వారికి మరొక బృందం కనిపించినది. అప్పుడు వీరు ఎవరు? అని మాలిక్ బిన్ ఔఫ్ ప్రశ్నించగా అతని తోటి వారు వీరు భర్చీలను తమ చేతులతో పట్టుకొని ఉన్న సైనికులు అని సమాధాన మిచ్చారు. అందుకు అతడు వీరు ఔస్ మరియు ఖజ్రజ్ తెగలకు చెందిన వారు. వీరి వలన కూడ మీకు ఎలాంటి ప్రమాదం లేదు అని సమాధానం ఇచ్చి అక్కడి నుండి మరి కొంచెం ముందుకు కదిలినారు. అప్పటికే ఆ సైన్యం బనూ సులైమ్ తెగవారి వలే మైదానంలో చేరిపోయింది. ఆ తరువాత మరొక సైనిక బృందం కనిపించింది. అప్పుడు మాలిక్ తన తోటి వారితో వీరు ఎవరు? అని ప్రశ్నించెను. అందుకు వారు ఇతడు ఒక గుర్రపు స్వారి చేయువాడు. ఇతని భుజాలపై భర్చీలు ఉన్నాయి. ఇతడు పొడుగా కూడ ఉన్నాడు. పైగా తలపై ఎరుపు రంగు తలపాగాను చుట్టుకున్నాడు అని సమాధాన మిచ్చారు. అందుకు మాలిక్ ఇతడు జుబైర్ బిన్ అవామ్ రజి. లాత్ విగ్రహ ప్రమాణం! ఇతనితో మీరు పోరడావలసి వస్తుంది. కావున మీరు నిలకడగా ఉండండి అని హెచ్చరించాడు. హ(జత్ జుబైర్ రజి ఆ లోయకు చేరుకోగా, అవిశ్వాసుల సైన్యం వారిని చూసింది. హ(జత్ జుబైర్ రజి పర్వతం వలే నిలకడగా ఉండి వారిని ఎదురించారు. ఆపై భర్చీలతో ఎంత బలంగా యుద్ధం చేశారనగా ఆ తాకిడికి ఆ లోయ మొత్తం ఖాళి అయి పోయినది. (రోషన్ సితారే, గులాం బారి సైఫ్, సంపుటి 2, పుట 52-53) (సీరతున్నబ వియ్యత్ లి ఇబ్నే హిష్షామ్ సంపుటి 2, పుట 456, వసియా మాలిక్ బిన్ ఔఫ్ లిఖౌమిహి వ లిఖా జుబైర్ లహుం షిర్కతు మక్తబతూ వ మత్బూఅత్ మి మిస్రి 1955)

ఉర్వాహ్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఇలా ఉల్లేఖించారు. యర్మూక్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు హ(జత్ జుబైర్ రజితో మేము మీతో కలసి యుద్ధం చేయాలని భావిస్తున్నాము, కాని మీరు ఎందుకు యుద్ధం చేయడం లేదని ప్రశ్నించారు. అందుకు హ(జత్ జుబైర్ రజి వారితో ఒక వేళ నేను యుద్ధం చేసినచో మీరు నాకు సహకరించరు అని సమాధానం ఇచ్చారు. అందుకు వారు మేము తప్పకుండా సహకరిస్తామని విన్నవించుకోగా, హ(జత్ జుబైర్ రజి శత్రువుల సైన్యంపై ఎంత బలముగా ధాడి చేశారనగా, శత్రువుల సైన్యంను చీల్చుకుంటూ చాలా ముందుకు వెళ్ళారు. ఆ తరువాత వెనుకకు తిరిగి చూడగా ఎవరు కనిపించలేదు. హ(జత్ జుబైర్ రజి మరల పోరాడుతూ వెనుకకు తిరిగి వస్తుండగా శత్రువులు వారి గుర్రపు ముకుత్రాడును పట్టుకొని వారి భుజాలపై బలమైన దాడులు చేశారు. ఫలితముగా వారి భుజాలలో లోతైన గాయాలు ఏర్పాడ్డాయి. వాటిలో బదర్ యుద్ధంలో ఏర్పడిన గాయం కూడ గలదు. ఉర్వా హ్ ఇలా తెల్పినారు: నేను నా వ్రేళ్ళను ఆ గాయపు గుంతలో వేసి ఆడుకునే వాడిని, అప్పటికి నేను చిన్న వయస్సులోనే ఉన్నాను. ఉర్వాహ్ మరల ఇలా తెల్పినారు: యర్మూక్ యుద్ధం జరిగిన సమయంలో హ(జత్ జుబైర్ రజితో పాటు హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రజి కూడ ఉన్నారు. అప్పటికి అబ్దుల్లాహ్ వయస్సు కేవలం 10 సంవత్సరాలు మాత్రమే, వారిని మరొక గుర్రంపై కూర్చోబెట్టి వారికి కాపలగా మరొక వ్యక్తిని నియమించారు. (సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ ఖతల్ అబీ జహల్, హదీస్ 3975).

సిరియాపై విజయం సాధించిన తరువాత హ(జత్ అమర్ బిన్ ఆస్ రజి నాయకత్వంలో ఈజిప్ట్‌పై దాడి చేశారు. ఈజిప్ట్‌ను జయించిన తరువాత హ(జత్ అమర్ బిన్ ఆస్ రజి ఇస్కందరియా అనే ప్రాంతంపై దాడి చేయాలని నిశ్చయించుకున్నారు. ఇస్కందరియా ప్రాంతానికి దక్షణాన నైలు నదీ ప్రవహిస్తుంది. కావున ఆ నది ప్రక్కనే ఒక గుడారమును ఏర్పాటు చేయడం జరిగింది. ఆ గుడారపు ప్రాంతాన్నే ఫస్తాత్ అంటారు. ఆ ప్రాంతమే తరువాత ఒక నగరముగా వెలిసింది. ఆ నగరపు నూతన కట్టడాల కలయికనే నేడు ఖాహిరా అనే నగరంగా పిలుస్తుంటారు. మొత్తానికి ఇస్కందరియా యొక్క కోటలను ముట్టడించడం జరిగింది. కాని ఒకవైపు కోటల పటిష్టత మరోవైపు ఇస్లాం సైనికులు తక్కువ సంఖ్యలో ఉండడంను గమణించిన హ(జత్ అమర్ బిన్ ఆస్ రజి హ(జత్ ఉమర్ రజి కు సైన్యాన్ని సహాయం కొరకు పంపించమని కోరగా, హ(జత్ ఉమర్ రజి 10 వేల మంది సైన్యాన్ని నలుగురు నాయకులను పంపించారు. ఆపై ఆ నలుగురు నాయకులలో ఒక్కొక్కరు వెయ్యి మంది సైనికులతో సమానం అని కూడ వ్రాసి పంపారు. వారిలో హ(జత్ జుబైర్ రజి కూడ ఒకరు. వీరు చేరుకోగానే హ(జత్ అమర్ బిన్ ఆస్ రజి కోటల ముట్టడి బాధ్యతలను వారికి అప్పగించారు. స్వయముగా వారు మాత్రం గుర్రంపై కూర్చొని కోట చుట్టు తిరిగి వచ్చారు. సైన్యాన్ని సిద్ధం చేశారు, గుర్రపు సైన్యాన్ని ఒక వైపు, సాధారణ సైన్యాన్ని మరో వైపు నియమించారు. ఫిరంగ్‌ల ద్వారా కోటపైకి పెద్ద పెద్ద రాళ్ళ వర్షం కురిపించారు. అలా 7 నెలల వరకు ముట్టడి కొనసాగింది. విజయమా అపజయమా తేల్చలేక పోవుచున్నారు. హ(జత్ జుబైర్ రజి ఒకరోజు ఇలా అన్నారు: ఈ రోజు నేను ముసల్మానుల కొరకు బలి అవుతాను అని ప్రకటించి నిచ్చెన వేసుకొని ఖడ్గమును చేతపట్టుకొని కోటపైకి ఎక్కడం ప్రారంభించారు. కొందరు అనుచరులు కూడ వారికి సహకరించారు. అనగా వారితో పాటు కోటపైకి చేరుకున్నారు. ఆపై అందరు ఒక్కసారిగా అల్లాహు అక్బర్ అని గట్టిగా నినాదం చేశారు. వారితో పాటు క్రింద ఉన్న సైన్యం కూడ గట్టిగా నినాదం చేసింది. దాని ఫలితముగా కోటలో ఉన్న భూమి చలించింది. ముసల్మానులు కోటలోకి ప్రవేశించారని క్రైస్తవులు భావించారు. వారు భయభ్రాంతులకు గురై అటు ఇటు పారిపోవడం ప్రారంభించారు. హ(జత్ జుబైర్ రజి కోటపై నుండి క్రిందికి దిగి కోట ద్వారములు తెరిచారు. ఫలితముగా సైన్యం మొత్తం కోటలోకి ప్రవేశించింది. (సేకరణ: రోషన్ సితారే, గులాం బారి సైప్ సంపుటి 2, పుట 54-55) (ముఅజముల్ బల్దాన్, పుట 259, ప్రచురణ అల్ ఫైసల్ ఉర్దూ బాజార్, లాహోర్ 2013)

హ(జత్ ఉమర్ రజి మరణం, ఖిలాఫత్ కమిటి సభ్యుల నియామకం వారిలో హ(జత్ జుబైర్ రజి ఉండడం వంటి విషయాలు బుఖారి హదీస్‌లో ఈ విధముగా గలవు. హ(జత్ ఉమర్ రజి మృతి చెందు సమయంలో ప్రజలు ఓ అమీరుల్ మోమినీన్! మీ తరువాత ఒకరిని ఖలీఫాగా నియమించండి అని అభ్యర్థించగా హ(జత్ ఉమర్ రజి ఖిలాఫత్ కొరకు నేను అనుచరులలో కొందరినే అర్హులుగా భావిస్తున్నాను. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మరణ సమయంలో కూడ వారిపట్ల సంతృప్తిని వ్యక్త పరిచారు. ఆ కొందరు అనుచరులలో హ(జత్ అలీ రజి, హ(జత్ ఉస్మాన్ రజి, హ(జత్ జుబైర్ రజి, హ(జత్ తల్హా రజి, హ(జత్ సఅద్ రజి, హ(జత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిలు గలరు అని తెల్పినారు. అంతేగాకా ఖిలాపత్ కమిటిలో హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి కూడ ఉంటాడని, కాని ఖిలాఫత్‌కు అర్హుడు కాదని తేల్చి చెప్పారు. ఆపై ఒకవేళ ఖిలాఫత్ సఅద్ రజికు లభించినచో వారే ఖలీఫాగా కొనసాగుతారు. అలా కాకుండా మీలో మరెవరైన ఖలీఫాగా ఎన్నుకోబడినచో మీరు తప్పకుండా హ(జత్ సఅద్ రజితో సహాయ సహకారములు తీసుకోగలరు. వారు పనిచేయడం లేదని గాని, ఏదేని తప్పిదము చేశారని గాని నేను వారిని పదవి నుండి తొలగించ లేదు, కేవలం కొన్ని అనివార్య కారణాల వల్లనే తొలగించాను. మీలో ఎవరు ఖలీఫాగా

**ఇమామ్ వాఖ్యములు**

"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"
(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)

**SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

ఎన్నుకోబడిన కూడ ముందుగా ముహాజిర్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోండి, వారి హక్కులు వారికి అందునట్లు చూడండి. వారి గౌరవ మర్యాదలను కాపాడండి. ఆ తరువాత అన్సార్‌ల పట్ల ఉత్తమముగా వ్యవహరించండి. వారు ముహాజిర్ల కంటే ముందుగానే తమ గృహాలలో విశ్వాసమును స్థాపించుకున్నారు. వారిలో సత్కార్యములు చేయువారిని స్వీకరించుము, సత్కరించుము. వారిలో ఎవరైన తప్పిదము చేసినచో వారిని మన్నించుము. అదే విధముగా నగరములలో ఉన్న ప్రజలందరి పట్ల ఉత్తమముగా వ్యవహరించాలని నేను కోరుచున్నాను. ఎందుకనగా వారు ఇస్లాంకు రక్షణ గోడలు, ధనాన్ని వసూలు చేయువారు. శత్రువుల వినాశకారులు. వారి ఇష్టముతోనే వారి వద్ద మిగిలిన దాని నుండే సేకరించుము. అదే విధముగా అరబ్‌లో ఉన్నటువంటి గ్రామీణ జాతివారితో కూడ ఉత్తమముగా వ్యవహరించమని కోరుచున్నాను. ఎందుకనగా వారు అరబ్‌లకు మూలం, ఇస్లాంకు ప్రాణం. వారి మిగిలిన సంపద నుండే సేకరించాలి. మరల వారిలో అర్హులైన వారికే ఆ సంపదను పంచి పెట్టాలి. మరల కాబోయే ఖలీఫాను అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకే అప్పగిస్తున్నాను. వారు ఏ ప్రజల నుండి బైఅత్ తీసుకుంటారో వారి వాగ్దానాలను వారు నెరవేర్చవలెను. వారిని రక్షించవలెను, వారిని ప్రోత్సహించవలెను. వారి శక్తి సామర్థ్యముల మేరకే వారి నుండి సేకరించగలరు అని సూచనలు చేశారు.

హజ్రత్ ఉమర్ రజి మృతి చెందినప్పుడు వారిని సమాధి చేసిన తరువాత హజ్రత్ ఉమర్ రజి పేర్కొన్న వారందరు ఏకమయ్యారు. ఆరుగురు సభ్యులు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఆ సమయంలో ఇలా అన్నారు. మీ వ్యవహారమును మీలోని ముగ్గురు వ్యక్తులకు అప్పగించుము. అప్పుడు హజ్రత్ జుబైర్ రజి నేను నా వ్యవహారమును అనగా ఓటును హజ్రత్ అలీ రజికి ఇస్తున్నాను అని తెలిపిరి. హజ్రత్ తల్హా రజి నేను నా వ్యవహారమును హజ్రత్ ఉస్మాన్ రజికు అప్పగిస్తున్నాను అని ప్రకటించిరి. హజ్రత్ సఅద్ రజి నేను నా వ్యవహారమును హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి కు అప్పగిస్తున్నాను అని తెలిపిరి. అప్పుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి హజ్రత్ అలీ మరియు హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ తాలా అన్‌హుం లతో మీ ఇరువురిలో ఎవరైతే ఖిలాఫత్ నుండి తప్పుకుంటారో మిగిలిన వారికి బాధ్యతలు అప్పగించెదము అని ప్రకటించెను. అల్లాహ్ మరియు ఇస్లాం అతనిని కాపాడుతుంది. దేవుని దృష్టిలో గొప్పవారైన వ్యక్తినే మీరు ఎన్నుకొందురు. అని తెలుపగా ఇరువురు మహాత్ములు మౌనంను ప్రదర్శించారు. అప్పుడు మరల హజ్రత్ అబ్దుర్రహ్మాన్ రజి కల్పించుకొని మీరు ఈ వ్యవహారమును నాకు అప్పగించుటకు సిద్ధముగా ఉన్నారా? అని ప్రశ్నించారు. అల్లాయే నాకు ఈ విషయంలో మార్గదర్శకం చేయును, అతడే తన దృష్టిలో గొప్పవాడిని ఎన్నుకొనును. ఈ విషయంలో నేను ఎలాంటి పొరపాటు చేయను అని కూడ తెల్పినారు. అందుకు ఇద్దరు సరే అని సమాధానమిచ్చారు. అప్పుడు అబ్దుర్రహ్మాన్ రజి వారి ఇరువురిలో ఒకరి చేయి పట్టుకొని ప్రక్కకు తీసుకవెళ్ళి "మీకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో బంధుత్వం గలదు. పైగా ఇస్లాంలో కూడ మీకు గొప్ప ఉన్నత స్థానం గలదు. ఈ విషయం మీకు కూడ తెలుసు. అల్లాహ్‌యే మిమ్ము కాపాడును. ఒకవేళ నేను మిమ్ములను ఖలీఫాగా ఎన్నుకున్నచో మీరు తప్పకుండా న్యాయబద్ధముగా నడుచుకుంటారా?, ఒకవేళ నేను ఉస్మాన్‌ను ఖలీఫాగా ప్రకటించినచో మీరు వారి ఆదేశాలను అనుసరించెదరా? వారి మాటలను పాటించెదరా? అని అడిగి అభిప్రాయాలను సేకరించారు. ఆ తరువాత హజ్రత్ అబ్దుర్రహ్మాన్ రజి రెండవ వ్యక్తిని కూడ ప్రక్కకు తీసుకవెళ్ళి పై విధముగానే ప్రశ్నించారు. వారి ఇరువురి నుండి పటిష్టమైన వాగ్దానంను తీసుకున్న తరువాత హజ్రత్ అబ్దుర్రహ్మాన్ రజి హజ్రత్ ఉస్మాన్ రజితో మీరు మీ చేతిని పైకి ఎత్తండి అని తెల్పి వారి చేతిపై బైఅత్ చేశారు. హజ్రత్ అలీ రజి కూడ హజ్రత్ ఉస్మాన్ రజి బైఅత్ చేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ సభ్యులు కూడ హజ్రత్ ఉస్మాన్ రజి బైఅత్ చేశారు. (సహి బుఖారి, కితాబ్ ఫజాయిల్ అస్స్‌హాబున్నబీ సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ ఖిస్సతుల్ బైఅత్ హదీస్ 3700).

మొత్తానికి ఈ ఘటనకు చెందిన వివరణ కొన్ని రోజుల ముందే ప్రస్తావించాను. ఇక్కడ కూడ హజ్రత్ జుబైర్ రజి ప్రస్తావన కారణంగా వివరించాను. హజ్రత్ జుబైర్ రజి ప్రస్తావన ఇంకా కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్ వచ్చే జుమాలో ప్రసంగిస్తాను.

ఇప్పుడు నేను కొన్ని అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును. వీరి సద్గుణములను కూడ తెలుపుతాను. ప్రస్తావించబడనున్న మొదటి అంత్యక్రియ ప్రార్థన మి'రాజ్ అహ్మద్ షహీద్ గారిది. వీరు మహ్‌మూద్ అహ్మద్ ఆఫ్ డోగ్రి గార్డెన్ జిల్లా పెశావర్ గారి కుమారులు. వీరిని అహ్మదియ్యా సంస్థ వ్యతిరేకులు ఆగస్టు 12వ తేదీన రాత్రి 9 గం॥లకు వారి మెడికల్ స్టోర్ వద్ద కాల్చి చంపారు. ఇన్నాలిల్లాహి వఇన్నా అలైహి రాజివూన్.

వారి వివరములు ఇట్లు గలవు. మృతులు తమ మెడికల్ స్టోర్ మూసివేసి రాత్రి 9 గం॥లకు ఇంటికి బయలు దేరుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఫైరింగ్ చేసి పరారయ్యారు. అమరునికి నాలుగు గోలీలు తగిలినవి. వాటి వలన ఘటనా స్థలంలోనే వీరు ప్రాణాలు కోల్పోయారు. అమరులైనప్పుడు వీరి వయసు 61 సం॥లు. అమరుని కుమారుడు చి॥ యాసిర్ అహ్మద్ ఈ ఘటన కంటే కొన్ని క్షణాల ముందే ఇంటికి బయలు దేరెను. మృతుని మొబైల్ ఫోన్ ద్వారా కుమారునికి ఈ సంఘటన గురించి తెలుపబడెను. కుమారుడు తిరిగి మెడికల్ స్టోర్ వద్దకు చేరుకోగా అప్పటికే మృతుడు మరణించెను. అమరుని వంశములో అహ్మదియ్యత్ వారి దాదా గౌ॥ అహ్మద్ గుల్, వారి సోదరులు గౌ॥ సాహెబ్ గుల్ గారి ద్వారా 1912 సం॥లో ప్రవేశించెను. వారు పష్తు భాషలో ప్రఖ్యాత కవిగా కూడ వుండిరి. ఈ వంశము షేఖ్ ముహమ్మద్ పెశావర్‌కు చెందినది. కాని తర్వాత ఈ వంశము బైఅత్ చేయనివారితో కలిసిపోయినది. మనము పైఘామి అంటాము. వారిలో చేరినది. అనగా ఖిలాఫత్ బైఅత్ చేయలేదు. మి'రాజ్ గారు వారి ముగ్గురు సోదరులతో పాటు 1990-91 సం॥లో బైఅత్ చేసి అహ్మదియ్యా సంస్థలో చేరారు. అప్పటి నుండి వారికి వ్యతిరేకత అమరులైనంత వరకు కొనసాగినది. వారి వద్ద పని చేసే ఉద్యోగులు కూడ వ్యతిరేకత వలన వారి వద్ద పని చేయుటకు నిరాకరించేవారు. సోషల్ మీడిలో కూడ గత కొంత కాలము నుండి తీవ్రమైన వ్యతిరేకత కొనసాగుతుండెను. తాహిర్ నసీమ్ రబ్వా గారి హత్యా ఫలితముగా వ్యతిరేకత మరింత పెరిగినది. ఇదే కోణంలో పండుగ తర్వాత ఖాదియానీలకు విరుద్ధంగా కుట్రలు తీవ్రతరం చేసి ఉద్యమించాలని పిలునిస్తుండి. వారిని ఆయా ప్రాంతాల నుండి ఖాళీ చేయించాలని పన్నాగం పండుతుండిరి. తదుపరి లక్ష్యం ఈ అమరులు నివాసముంటున్న ప్రాంతమే చేసుకోబడెను. ఈ అమరులు విశిష్ట గుణములు కలిగి వుండిరి. క్రమం తప్పకుండా ఇంట్లో సామూహికంగా నమాజ్ చదువుటకు ఏర్పాట్లు చేయబడెను. ఖిలాఫత్ పట్ల అంతులేని అభిమానముండెను. ఎమ్.టి.ఏ. ద్వారా ఖుత్బాలు వినుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకునేవారు. జమాఅత్ కార్యక్రమాలలో పాల్గొనడంతో పాటు ఆతిథ్యము, ప్రజా సేవ, పేదల సహాయము వీరి ప్రత్యేక లక్షణములు. అవసరమున్న వారికి ఉచితంగా మందులు అందించేవారు. వంశములోని ప్రతి వ్యక్తితో సత్సంబంధములుండెను. సోదరుల కుటుంబములతో ఆప్యాయత యుండెను. సోదరులతో వున్నటువంటి ప్రేమ అహ్మదియ్యత్ స్వీకరించినత తర్వాత మరింత పెరిగినది. ప్రచారము చాలా ఉత్సాహంగా చేసేవారు. తహ్‌రీకె జదీద్ క్రొత్త సంవత్సరం ప్రారంభమైనప్పుడు హోదాదారులు రాబోవు సంవత్సరం చందా వాగ్దానము తీసుకొనుటకు వారి వద్దకు వెళ్లినప్పుడు వారు తమ కీసలో చెయ్యి పెట్టి కీసలో వున్న డబ్బు మొత్తం చెల్లించేవారు. ఈ సంవత్సరం కూడ వారు అలాగే చేశారు. వారి కుమారుడు యాసిర్ 2012 సం॥లో ఆస్ట్రేలియా వలస పోయినప్పుడు ఈ అమరులు కూడ వారితో పాటు ఆస్ట్రేలియా వలస పోయిరి. కాని 2014 సం॥లో తమ కుమారుణ్ణి తీసుకొని తిరిగి పాకిస్తాన్ వచ్చేసిరి. నా ప్రాంతము, దేశములో వుంటూ పేదలకు సేవచేయలనేదే నా కోరిక, పాకిస్తాన్‌లో నివాసముండాలని నా మాతృ దేశ ప్రేమ నన్ను వివశున్ని చేస్తుందని వారు చెప్పారు.

నేను ఆస్ట్రేలియాలో పర్యటించినప్పుడు వీరక్కడ నాతో భేటి అయినారు కూడ. సుదీర్ఘ కాలము నుండి వీరు పెశావర్ జమాఅత్ ఆతిథ్య కార్యదర్శిగా వుండిరి. మాతృదేశ ప్రేమలో అహ్మదీయులు మాత్రం ప్రతి త్యాగము చేయుటకు

సిద్ధముగా వున్నారు. నామమాత్రముగా మాతృదేశ గుత్తేదారులుగా వున్నటువంటి వీరు అహ్మదీయులను నిందించడం, వారికి నష్టము కలిగించడం ఏమియును చేయలేరు. ఏది ఏమైనప్పటికి అహ్మదియ్యత్ స్వభావములో వున్న దాని ప్రకారమే వారు పని చేస్తారు. చాలా సుదీర్ఘ కాలము నుండి వీరు పిశావర్ ఆతిథ్య కార్యదర్శిగా పని చేశారు. బ్రతికి వున్నంత వరకు వారీ పదవిని అలంకరించు అనుగ్రహము పొందారు. గత రమజాన్‌లో వారు ఇతికాఫ్‌లో కూర్చున్నారు. వారి ఒక సోదరులు ఫారూఖ్ అహ్మద్ గారు వీరి కంటే ముందే ఒక దుర్ఘటనలో మృతి చెందారు. రెండవ సోదరుని దుకాణము వీరికి దగ్గరలోనే వున్నది. వారికి కూడ ప్రమాదమే వున్నది. తరచుగా బెదిరింపులు అందుతుంటాయి. అమరునికి జ్ఞాపకముగా భార్య గౌ॥ రషీదహ్ మి'రాజ్ గారు, ముగ్గురు కుమారులు యాసిర్ 27 సం॥, ముసవ్విర్ అహ్మద్ 25 సం॥లు, జాజిబ్ 14 సం॥లు, కుమార్తె ఆయిషా ఎమ్.బి.బి.ఎస్ విద్యార్థిని. జాజిబ్ కూడ తమ పాఠశాలో తీవ్రమైన వ్యతిరేకత ఎదర్కొంటున్నాడు. అల్లాహ్ తఆలా ఈ పిల్లలను కూడ వ్యతిరేకుల బారిన పడకుండా రక్షించుగాక! ప్రస్తుతం పాకిస్తాన్‌లో వ్యతిరేకత మరల తీవ్రతరమైనది. ఇసెంబ్లీ సభ్యులు సైతం అబద్దలాడుతు అసత్య విషయములను మనకు అంటగట్టి ప్రజల బనోభావాలను రెచ్చగొట్టుటకు ప్రయత్నిస్తున్నారు. జమాఅత్‌తో ఎలాంటి సంబంధము లేని వారి తప్పుడు పనులను జమాఅత్‌నకు అంటగట్టుతారు. అనంతరం వీరు అహ్మదీయులేనని దుష్ప్రచారము చేస్తారు. వాస్తవానికి ఆయా తప్పుడు పనులు చేసేవారికి జమాఅత్‌తో ఎలాంటి సంబంధముండదు. ఈ రోజులలో చవక ప్రచారము కొరకు ప్రతి అసమర్థుడు యూట్యూబ్‌లో జమాఅత్‌నకు విరుద్ధంగా కార్యక్రమాలు రికార్డు చేసి, తప్పుడు విషయములను జమాఅత్‌నకు అంటగట్టుతూ నేను చాలా పెద్ద పుణ్య కార్యము చేస్తున్నాని భావిస్తున్నాడు. యదార్థముగా వీరు సదుద్ధేశములు కలిగి లేరు. కేవలం చవక ప్రచారము కోరుతున్నారు. ఈ దుష్టుల దుష్టత్వమును అల్లాహ్ తఆలా వారిపై తిప్పి పడవేయుగాక! ప్రస్తుతం పాకిస్తాన్‌తో పాటు జమాఅత్ ప్రపంచవ్యాప్తముగా మనము దుఆలపై చాలా దృష్టి సారించాల్సిన అవసమున్నది. రబ్బి కుల్లి షైఇన్ ఖాదిముక రబ్బి ఫ్‌హఫనీ వన్‌సుర్నీ, అల్లాహుమ్మ ఇన్నా ఇన్నా నజ్అలుక ఫీనుహూరిహిమ్ అనవూజుబిక మిన్ షురూరిహిమ్, దురూద్ షరీఫ్ చాలా చదవండి. ఈ దుష్టుల నుండి అల్లాహ్ తఆలా ప్రతి అహ్మదీయుణ్ణి రక్షించుగాక! వీరు శత్రుత్వములో పెరుగుతున్న కొద్ది మనము అత్యధికంగా అల్లాహ్ తఆలా ఆస్థానములో మొకరిల్లవలసిన అవసరమున్నది.

అమరుని కుమారుడు యాసిర్ ఇట్లు వ్రాశారు. అల్లాహ్ కృపానుసారము తండ్రి గారు వసియ్యత్ చేశారు. చందాలలో సదా అహమహమికతో పాల్గొనేవారు. ఇంతేగాక ప్రజల పట్ల చింతించేవారు, ఆర్థిక సమాయం చేసేవారు. నా తండ్రి గారు చాలా ధైర్యవంతులు, అభయులు. వ్యతిరేకతను లెక్క చేయకుండా ఎల్లప్పుడు నిర్భయంగా వుండేవారు. అల్లాహ్‌ను నమ్ముకునేవారు. నేను వ్యతిరేకతకు భయపడను, నా అల్లాహ్ నాకు తోడుగా వున్నాడని ప్రతి సారి అనేవారు. ఇంకా ఇట్లనిరి. ఎంతో నిరాడంబరులు, దాతృత్వ మనసు కలిగివుండిరి. ఎల్లప్పుడు విశాల హృదయముతో ప్రజలకు సహాయం చేసేవారు. చాలా ధర్మబద్ధత కలిగి వుండిరి. ఎల్లప్పుడు దైవస్మరణలో నిమగ్నమై వుండేవారు. అల్లాహ్‌తో చాలా గట్టి సంబంధము కలిగి వుండిరి. అల్లాహ్‌ను నమ్ముకునేవారు. క్రనిమం తప్పకుండా నమాజులు సలుపేవారు. తహజ్జుద్ నమాజ్ కూడ ప్రతి రోజు చదివేవారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం పవిత్ర ఖుర్ఆన్ పఠించేవారు. తమ పిల్లలకు కూడ ఈ విషయమును గట్టిగా చెప్పేవారు. ఈసారి వీరు రమజాన్‌లో ఇతికాఫ్‌లో కూడ కూర్చొనివుండిరి. నేను స్వప్నములో దుష్టుల, దాంబికుల అతి భయంకరమైన అంతమును చూశానని చెప్పేవారు. మన కొరకు అల్లాహ్ తఆలా ఎంతో అధికంగా దాచి పెట్టాడని చెప్పేవారు.

ఆస్ట్రేలియా అమీర్ గారిట్లు వ్రాసిరి. వారిక్కడ అనగా ఆస్ట్రేలియాలో వున్నంత కాలము చాలా ఉత్సాహముగల అహ్మదీయునిగా వున్నారు. ఇలాగే ఇతర సభ్యులు కూడ వ్రాశారు. జమాఅత్‌లో చాలా చురుకుగా పాల్గొనేవారు. అందరితో కలిసి మెలిసి వుండేవారు, ఆప్యాయత గల వ్యక్తి, చాలా ఆతిథ్య గుణము, నిరాడంబరత కలిగి వుండిరి. ఎంతో ధైర్యవంతులు, ఉత్సాహభరితమైన అహ్మదీయులుగా వుండిరి. చాలా తక్కువగానే మాట్లాడేవారు కాని మృదువుగా సంభాషించేవారు. వారు తిరిగి వెళ్ళుపోతునప్పుడు పాకిస్తాన్‌లోని దుర్భర పరిస్థితుల వలన స్నేహితులు, పిల్లలు కూడ వెళ్లకూడదని చెప్పారు. కాని వారిట్లు సమాధానమిచ్చేవారు. జమాఅత్ మార్గములో ప్రాణాలు కోల్పోయినచో ఇంతకంటే అదృష్టము మరేముంటుందని, ఇదొక సత్కారమగును. అనంతరం తిరిగి వచ్చేసిరి. అక్కడి జయీమ్ అన్సారుల్లాహ్ మెల్‌బోర్న్ ఇట్లు వ్రాశారు. కొన్ని రోజుల క్రితం అనగా అమరులు కాక రెండు రోజు ముందు నాకు వారు ఫోన్ చేశారు. వ్యతిరేకత చాలా పెరిగిపోయినది. కాని నేను భయపడేవాడిని కాదని చెప్పారు.

రెండవ జనాజ చిరంజీవి అదీబ్ అహ్మద్ నాసిర్ మురబ్బి సిల్సిల గారిది. వీరు ముహ్మద్ నాసిర్ డోగర్ గారు ఏధిపూర్ నారూవాల్ కుమారులు. ఆగస్టు 9వ తేదీన కొద్దిపాటి అనారోగ్యము తర్వాత మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజిఊన్. జమాఅలో చేరిన తర్వాత వీరు 2017 జూలైలో చదుతు పూర్తి చేసుకున్నారు. అనంరతం ఆచరణ మైదానములో అడుగు పెట్టారు. ఇస్లాహ్ వ ఇర్షాద్ మఖామీ అధ్వర్యములో వీరు సేవలందిస్తుండిరి. వీరి వివాహ సంబంధము కూడ కుదిరినందున వివాహము జరగవలసి వుండెను. ఆగస్టు 9వ తేదీన వీరికి టైఫాయిడ్ జ్వరము సోకెను. అనంతరం టైఫాయిడ్ ముదిరెను. కావున వీరి మెదడులో వాపు వచ్చెను. దీని వలన వారు జాగ్రత్తలు పాటించలేక పోయారు. తమ బాధ్యతలు నిర్వర్తిస్తు ప్రయాణము సైతం చేశారు. సారాంశమేమనగా రెండు మూడు రోజులు అనారోగ్యమునకు గురౌన తర్వాత ఇదే జ్వరము వలన వారు మృతి చెందారు. వారి తండ్రి నాసిర్ డోగర్ గారిట్లు తెలిపారు. నా కుమారుడు జీవిత సమర్పితునిగా తల్లిదండ్రులైమన మాకు గర్వకారణముగా వుండెను. మా కుమారుడు ఎంతో పుణ్యాత్ముడు, సత్యవంతుడు, నమాజ్, ఉపవాసములను పాటించేవాడు, అతి సాధారణ, మృదువైన మాటలు మాట్లాడేవాడు. ముఖముపై ఎల్లప్పుడు చిరునవ్వ చిందేది. ఈ విశిష్టతలను వారి స్నేహితులు అనగా వారితో సంబంధమున్న ఇతర మురబ్బీలు కూడ వ్రాశారు. సదా నవ్వు ముఖంతో వుండేవారు. జమాఅత్ ప్రేమ, సేవ భావము అధికంగా కలిగి వుండిరి. అందరి మనన్నలు పొందిరి. చీనే జమాఅత్‌లో ప్రసుతం వీరు సేవలందిస్తుండిరి. అక్కడ నియామయకం కాక ముందు నుండే మస్జిద్, మురబ్బి గృహమును నిర్మించుటకు చాలా ఉత్సాహము, భావముతో పని చేస్తుండిరి. తమ నెల వేతనములో నుండి 30 వేల రూ॥లు ప్రోగు చేసి మస్జిద్ నిర్మించుటకు పంపిరి. పని మొదలు పెట్టాలని పదే పదే చెప్పేవారు. అల్లాహ్ తఆలా శుభము కలిగించును, పని మొదలు పెట్టాలనే పదాలను మేము వారి నోట ఎల్లప్పుడు వినేవారము. వారి తల్లి నాసిరహ్ గారిట్లు తెలిపారు. అదీబ్ అహ్మద్ జన్మ దినము మాకు ఎంతో సంతోషకరమైన రోజు. ఎందుకనగా మేము అతణ్ణి దైవ మార్గములో సమర్పించియుంటిమి. నలుగురు కుమార్తెల తర్వాత అల్లాహ్ తఆలా కుమారుణ్ణి ప్రసాదించగా మా ఆనందానికి అవదుల్లేకుండా పోయెను. ఇతడు పెరిగి మురబిబ్బ అవుతాడని సంతోషము కలిగెను. మమ్ములను జామిఅ పిలిచి అదీబ్‌కు షాహిద్ పట్టా లభించినదని చెప్పిన రోజు మాకు రెండవ ఆనందము కలిగినది. ఎంతో పుణ్యాత్ముడు, విధేయుడైన కుమారుడు. విధుల్లో వున్న ప్రాంతము నుండి రోజు ఫోన్ చేసి మాట్లాడేవాడు, మందుల గురించి వాకబు చేసేవాడు. తల్లి ఆరోగ్యము గురించి అడిగేవాడు. ఆరోగ్యము పట్ల జాగ్రత్త పడాలని ప్రతి సారి చెప్పేవాడు. దైవ చింతన కలిగిన వుండెను. గోధుమల పంట కోసినప్పుడు ఎక్కువ గోధుమలు నిల్వ వుంచండి, అవసరమున్న వ్యక్తులు వస్తుంటారు, పేదలకు సహాయము చేయవలసి వుంటుంది, వారికి ఇవ్వవలెనని తన తల్లికి చెప్పే వాడు.

ఏధిపూర్‌లోని ఒక గ్రామమైన చీనే జమాఅత్‌లో ఒక్క గది మాత్రమే వుండెను. అక్కడ తగిన ఏర్పాట్లు లేకుండెను. అయినను ఎంతో సహనముతో అక్కడ విధులు నిర్వహించెను. జిల్లా ఫైసలాబాద్ మురబ్బి జావేద్ లంగా గారిట్లు వ్రాశారు. మృతుడు జీవితమును సమర్పించి దానిని పూర్తిగా అర్థము చేసుకొని జీవితము గడుపుతుండెను. చాలా శ్రమటోడ్చి జమాఅత్

సేవలందించెను. మంచి శిక్షణతో పాటు హోదాదారులకు ఉత్తమ రీతిలో శక్తిమేర సహకరించెను. శిక్షణ కొరకు ప్రత్యేకంగా ఖలీఫాల క్లిప్స్‌ను జమాఅత్ సభ్యులకు వినిపించేవారు. ఎవరిలోనైనా ఏదేని లోపము చూచినప్పుడు వారి ఆత్మ గౌరవమును దృష్ట్యా వారిని విడిగా కలిసి వారికి నచ్చచెప్పేవారు. ప్రతి ఒక్కరికి సహకరించేవారు. ఖిలాఫత్ పట్ల ప్రేమ, జమాఅత్ వ్యవస్థ విధేయత, కలిసి మెలిసి వుండుతనము, సత్ప్రవర్తనలు, మృదుస్వభాము, నిరాడంబరత మృతుని ప్రత్యేక విశిష్టతలు. చాలా నాగరికులు, ప్రతి స్థితిలో అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపేవారు. అల్లాహ్ తఆలా వారి తల్లిందడ్రులకు కూడ శాంతి, సహనము ప్రసాదించుగాక! ఈ బాధను భరించు శక్తినిచ్చుగాక! సోదరీమణులకు కూడ సహనము కలిగించుగాక! అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణముతో వ్యవహరించి కరుణించుగాక! స్థాయి అంతస్తులను పెంచుగాక!

నేను ప్రస్తావించనున్న మరో జనాజ గౌ॥ హమీద్ అహ్మద్ షేఖ్ గారిది. వీరు షేఖ్ ముహమ్మద్ హుసేన్ గారి కుమారులు. ఆగస్టు 12వ తేదీన గుండె నొప్పితో వీరు 85 సంవత్సరముల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన హజ్రత్ షేఖ్ నూర్ అహ్మద్ గారి మనుమలు. వీరి తండ్రి షేఖ్ ముహమ్మద్ హుసేన్ గారు అమీర్ జమాఅత్ చినియోట్‌గా సేవలందించు అనుగ్రహము పొందారు. బైఅత్ తర్వాత తమ ఇద్దరు కుమారులను విద్యాభ్యాసం కొరకు ఖాదియాన్ పంపాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ షేఖ్ నూర్ అహ్మద్ గారిని ఆదేశించిరి. కావున గౌ॥ హమీద్ అహ్మద్ షేఖ్ గారి తండ్రి షేఖ్ ముహమ్మద్ హుసేన్ గారు ఖాదియాన్ నుండి మెట్రిక్ చేశారు. ఇలా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు గారి సహవిద్యార్థి అయ్యే అదృష్టము వీరికి లభించినది. హమీద్ అహ్మద్ షేఖ్ గారి తాత (తల్లి వరుస) హజ్రత్ మౌల్వీ అబ్దుల్ ఖాదిర్ లుధ్యాన్వీ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 313 అనుచరులలో ఒకరు. హమీద్ షేఖ్ గారి వివాహము కపూర్‌థలా నివాసి హజ్రత్ మున్షి జఫర్ అహ్మద్ గారి మనుమరాలితో అయినది. గౌ॥ హమీద్ షేఖ్ గారు చార్టెడ్ ఆర్కిటెక్ట్‌గా వుండిరి. 1973లో ఇక్కడ లండన్‌లో తమ విద్యను పూర్తి చేసుకొన్నారు. మన రోటి ప్లాంట్ ఇంచార్జి అయిన రషీద్ అహ్మద్ వింబుల్డన్ గారు వీరి సోదరులే. వీరి జ్ఞాపకార్థం ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. మృతుని ఒక కుమారులు షేఖ్ అబ్దుర్రజ్జాఖ్ గారు ఇక్కడి మన ఆర్కిటెక్ట్ అసోసియేషన్ ఖుద్దాముల్ అహ్మదీయ వైస్ ఛైర్మన్‌గా కూడ వున్నారు. షేఖ్ అబ్దుర్రజ్జాఖ్ గారిట్లు వ్రాశారు. నా తండ్రి గారు చాలా ప్రేమించే కుమారులు, విశ్వాసము గల కుమారులు, భర్త, తండ్రి, తాతగా వుండిరి. వంశములోని సభ్యులందరు వారిని ఆదరించేవారు. వీరు జమాఅత్‌లో ఎంతో పుణ్యాత్ములు, వినమ్రులు. సేవ చేయుటకు ఎప్పుడైనా ఏ అవకాశము వచ్చినా దానిని వదులుకునేవారు కాదు. వర్తమాన ఖలీఫాకు ఉత్తరములు వ్రాసేవారు. తమ పిల్లలకు కూడ ఉత్తరములు వ్రాయాలని ఇలాగే చెప్పేవారు. ప్రతి చోట స్థానిక జమాఅత్‌తో సత్సంబంధములు పెట్టుకోవాలని పదే పదే చెప్పేవారు. సామూహిక నమాజులు సలుపవలెనని పిల్లలకు సూచించేవారు. జమాఅత్ ఆర్థిక పిలుపులలో అహమహమికతో పాల్గొనేవారు. చాలా గట్టిగా చెప్పి తమ మరణము కంటే రెండు వారాల క్రితం తమ చందాలన్ని ఏమాత్రం బకాయా లేకుండా చెల్లించారు. అక్కడ అనగా నైజేరియాలో కూడ వీరు కొంత కాలమున్నారు. అక్కడ కూడ మస్జిదులు, ప్రచార కేంద్రాల భూములను తమ వృత్తిని బట్టి అలంకరణలో కీలకమైన సహాయమందించారు. నైజేరియాను విడిచి వస్తున్నప్పుడు తమ వాహనమును జమాఅత్ కొరకు కానుకగా ఇచ్చివేసిరి. పాకిస్తాన్‌లో కూడ హుజూర్‌కు ఛైర్మన్‌గా సేవలందించారు. వాస్తవానికి వివిధ రకాలుగా జమాఅత్ సేవ చేయు అనుగ్రహమును వీరు పొందారు. వీరి పిల్లలకు కూడ వీరి సత్కార్యములను కొనసాగించుటకు అనుగ్రహించుగాక! మృతునితో కరుణ, క్షమాగుణంతో వ్యవహరించుగాక! స్థాయి అంతస్థులను పెంచుగాక! జుమా తర్వాత ఇన్‌షాఅల్లాహ్ ఈ ముగ్గురి జనాజ నమాజులను చదివించెదను.

(2వ పేజీ తరువాత)

ఈ అంశంను గూర్చి మరొక సూక్తిలో ఈ విధముగా గలదు:

**ఇన్నల్లాహ ష్తర మినల్ మూమినీన అన్‌ఫుసహుం వ అమ్ వాలుహుం బి అన్నలహుం జన్నత. (తౌబహ్: 111)**

అనగా: నిశ్చయముగా అల్లాహ్ విశ్వాసుల నుండి వారి ప్రాణాలను, వారి ధనమును వారికి స్వర్గమునిచ్చుటకై విక్రయములు జరుపెను.

చేసిన వాగ్దానాలను నెరవేర్చు సత్యమైన అల్లాహ్ నుండి ఒక వ్యక్తికి తాను జీవించి ఉండగానే స్వర్గమును పొందు శుభవార్త లభించినచో అతడు తన జీవిత లక్ష్యమును పొందిన వాడగును. ఈ సూక్తి చివరి భాగంలో అల్లాహ్ తాలా ఆర్థిక త్యాగాలను చేయు సైనికులకు ఎంతో స్పష్టముగా పదాలతో ఈ శుభవార్తనిచ్చెను. అదేమనగా, తమ రక్తంను చెమటగా మార్చి సంపాదించిన పవిత్ర సంపధ నుండి నా ప్రీతి కొరకు ఖర్చు చేయు వారలారా! నేను మీకు తెల్పునదేమనగా,

**ఫస్తబ్‌షిరూ బిబఇకు ముల్లజి బాయఅతుం బిహీ వ జాలిక హువల్ ఫౌజుల్ అజీం. (తౌబహ్: 111)**

అనగా అతడితో చేసిన ఈ వ్యాపారమునకు మీరు సంతోషపడుడు, చాలా గొప్ప విజయమిదే.

మన కరుణామయుడైనా, దయాసాగరుడైనా అల్లాహ్ మనపై ఎంతటి ఉపకారం చేశాడనగా, అతడే మనలను పుట్టించెను, అతడే మనకు జీవితంను ప్రసాధించెను. అతడే సంపాదించే శక్తిని ఇచ్చెను, అంతకు మించి అతడు ఇచ్చిన అనుగ్రహము, అతని కరుణ ద్వార సంపాదించిన ధనములో నుండి ఒక భాగమును అతని ప్రీతి కొరకు అతని మార్గములో ఖర్చు చేసినందున ఆ దైవం ఎంతో సంతోషించి ఫలితముగా స్వర్గము లభించుననే శుభవార్తను ఇచ్చెను. నిజము చెప్పదలచినచో ఒక విశ్వాసికి ఇంతకు మించిన మరొక అద్భుతమైన బహుమానం ఏదైన ఉండునా?.

దైవ మార్గములో ఖర్చు చేయు విషయంను గూర్చి, ఈ పుణ్యకార్యములో అలసత్వం వహించు వారిని నిర్లక్ష్యం వదిలివేయమని హెచ్చరిస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను:

**యా అయ్యు హల్లజీన ఆమను అన్‌ఫికు మిమ్మ రజక్‌నా కుం, మిన్ ఖబిలి అన్ యాతియ యౌముున్ ల్లా బైఉన్ ఫిహి వలా ఖుల్లతున్ వలా షఫా అతున్ వల్ కాఫిరూన హుముజ్జాలిమూన్. (సురహ్ బఖరహ్ : 255).**

అనగా ఓ విశ్వాసులారా! క్రయ విక్రయాలు గాని, స్నేహము కాశ్రీనని, మధ్యవర్తిత్వము కాని ఉండని దినము రాక ముందే మేము మీకు ప్రసాదించిన దానిలో నుండి వినియోగపర్చుడు. అవిశ్వాసులే అన్యాయము చేయువారు.

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, దైవ మార్గములో ఖర్చు చేయని వారిని అల్లాహ్ తాలా దౌర్జ్యనుడని పేర్కొనెను. పరలోకములో లభించే అద్భుత బహుమానాలకు బదులుగా కేవలం తాత్కలికమైన ఈ ప్రాపంచిక సంతోషాలకు, సౌఖ్యములకు ప్రాధాన్యత నిచ్చే వారిని మించిన మరొక దౌర్భాగ్యుడు ఎవరైన ఉండునా?.

దైవానుగ్రహమును చేకూర్చునటు వంటి ఈ కొన్ని పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తుల ప్రస్తావన తరువాత మనమిప్పుడు మన ప్రియతమ నాయకుడు హజ్రత్ ఖాతముల్ అన్బియా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రధమైన, మార్గ దర్శకమైన ప్రవచనములను కూడ పరిశీలించుదాం. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ మానవుని వద్ద ఎలాంటి విద్యా బుద్ధులు నేర్చుకొని నిరక్ష్యరాసులు, వారు కేవలం సర్వజ్ఞాణి అయిన అల్లాహ్ తాలా నుండే ప్రపంచము మొత్తంనకు మార్గదర్శకం చేయు, సన్మార్గం చూపు విద్యను అభ్యసించెను. ఆర్థిక త్యాగాలకు చెందిన అంశంలో కూడ వారు తమ సమాజీకులకు అసాధారణమైన మార్గదర్శకం చేసి చూపిరి. వాటిలో కొన్నింటిని ఉదాహరణగా మీ ముందు ప్రస్తావించెదను. వారి ప్రతి ఆదేశము ఎంతో శ్రద్ధతో చదువి, గుర్తుంచుకోవలసినవి.

ఒక దైవ ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు: "ఓ ఆదమ్

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ਕਾਦੀਆਨ
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 24 SEP2020 Issue No. 39.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

సంతానమా! నీవు విశాల హృదయంతో దైవ మార్గములో ఖర్చు చేయుము. ఫలితముగా అల్లాహ్ తలా కూడ నీపై ఖర్చు చేయును. ”

**(ముస్లిం కితాబు జ్జకాత్, హదీస్ 2308)**

మరో ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. “ అల్లాహ్ తాలా ఒక వ్యక్తికి ధనమును ప్రసాదించి, ఆ ధనమును సరైన మార్గములో ఖర్చు చేయుటకు కావలసిన అసాధారణమైన విజ్ఞానాన్ని అందించినచో,” అట్టి వ్యక్తి గర్వించదగిన వ్యక్తి.

**(బుఖారి, కితాబు జ్జకాత్, బాబ్ ఇన్ఫాఖుల్ మాలి ఫి హఖ్ఖహు)**

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. “ సంపద అధికముగా ఉన్న వ్యక్తియే ధనవంతుడు కాదు, ఎవరి హృదయం విశాల దృక్పథంను కల్గి ఉండునో వారే ధనవంతులు, అనగా మనస్ఫూర్తిగా దేవుని మార్గములో లెక్కచేయకుండా ఖర్చు చేయువారు. ” **(తిర్మిజి, అబువాబు జ్జహద్, బాబ్ మా జాఅ ఇన్నల్ ఘని ఘని ఉన్నఫ్సి.)**

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు: “ దేవుని మార్గంలో ఖర్చు చేసిన వ్యక్తికి, ఫలితముగా ఏడు వందల రెట్లు అధికముగా ప్రతిఫలమును అందించును.”

**(తిర్మిజి, బాబ్ ఫజల్ అన్నఫకతు ఫి సబీలిల్లాహి)**

మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు: “ సత్కార్యములన్నింటిలో ఉత్తమమైన సత్కార్యము దాన ధర్మాలు చేయుట.” **(అల్ ముఅజిముల్ కబీర్ లిల్ తిబ్రాని, హదీస్ సంఖ్య 12663, కన్‌జుల్ ఆమాల్ హదీస్ సంఖ్య 16015)**

మరొక హదీస్‌లో ఇలా గలదు: “ ప్రతి రోజు ఉదయం ఇరువురు దేవదూతలు అవతరించెదరు, వారిలో ఒకరు ఓ అల్లాహ్! దైవ మార్గములో ఖర్చు చేయువారికి శ్రేష్టమైన ప్రతిఫలములను సమకూర్చుము, మరియు వారి అడుగుజాడలో నడుచువారిని కూడ పుట్టించుము. అని, రెండవ దూత ఓ అల్లాహ్! ధనమును నిల్వచేయు వారిని వినాశనం చేయుము, అనుగ్ర రహితులను చేయుము. అని దుఆలు చేయుదురు. ”

**(బుఖారి, కితాబుజ్జకాత్, బాబ్ ఖౌలుల్లాహ్ తాలా, ఫ ఇమ్మా మన్ అతా వత్తఖా, అల్లాహుమ్మ అఅత మున్‌ఫిఖ్ మాల ఖలఫన్)**

(ఉత్తమమైన, సంస్కారవంతమైన సంతానంను పొందని వారికి ఈ హదీస్‌లో ఒక గొప్ప హితబోధ గలదు. ఓ పరీక్షించే వారలారా! ఈ చిట్కాను కూడ పరీక్షించి చూడు.)

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు: “ దేవుని మార్గంలో ఖర్చు చేసి, దేవుని వద్ద భద్రపర్చుకున్నదే మీ అసలైన సంపద. మిగిలిన సంపద అంతయు మీ వారసులదే.” **(ముస్లిం కితాబు జ్జకాత్ బాబ్ బయాన్ అన్న అఫజల్ సద్‌ఖతు అస్సహీహు అశ్శహీహు హదీస్ సంఖ్య 2383)**

మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు: “ ముసల్మాను వ్యక్తి దాన ధర్మాలు చేసినచో అతని ఆయుష్షు పెరుగును. నీచ మరణం నుండి కాపాడబడును.” **(కన్‌జుల్ ఆమాల్ హదీస్ సంఖ్య 16062)**

మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు: “ ప్రతి సమాజానికి ఒక పరిశీలన గలదు, నా సమాజం మాత్రం ధనముతో పరిక్షించబడును.”

**(తిర్మిజి కితాబుజ్జహద్, బాబ్ మా జాఅ అన్ ఫితునతి హాజల్ ఉమ్మతి ఫిల్ మాలి.)**

మరల ఇలా గలదు: “ దైవ మార్గములో లెక్క పెట్టుచు ఖర్చు చేయకుము, అలా చేసినచో అల్లాహ్ తాలా కూడ మీకు లెక్క ప్రకారముగానే ప్రతిఫలమును ఇచ్చును. మీ ధన సంచులను లోభితనంతో మూటలు కట్టి దాచుకోకుము, అలా చేసినచో అవి అలానే కట్టి పడి ఉండును. కావున మీకు సాధ్యమైనంత వరకు విశాల భావనతో ఖర్చు చేయుము.”

పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహదీస్‌లో లభించే మార్గదర్శనమును పరిశీలించినచో దైవ సామిప్యమును, దైవ ప్రీతిని పొందుటకు కావలసిన ఖచ్చితమైన, నమ్మకమైన మార్గం కేవలం ఆర్థిక త్యాగం చేయడమే నని స్పష్టముగా తెలుస్తుంది. ఆ ఆర్థిక త్యాగాల వలన త్యాగము చేయువారికి ఒకవైపు అల్లాహ్ ప్రీతి లభించడంతో పాటు, మరోవైపు అలాంటి స్వచ్ఛమైన దైవ దాసులకు ఈ ప్రపంచములోనే దయామయుడు, కరుణా మయుడైన అల్లాహ్ అధికముగా అనుగ్రహించడం మొదలు పెట్టును. తన సన్నిధి నుండి వారి ఒడిని తన అనుగ్రహములతో నింపును. అసంఖ్యాకముగా అనుగ్రహించును. వారి కష్టాలను, బాధలను దూరం చేయును. వారి జీవితంలోనే శుభములను చేకూర్చును. ఇవియే గాకుండా వారికి వారి జీవితంలోనే స్వర్గమయమైన జీవితమును ప్రసాధించును. అంతేగాకా స్వయముగా తానే వారి సంరక్షణ బాధ్యతలను చేపట్టును. వారి అవసరాలను తీర్చును. ఆర్థిక త్యాగం చేయువారికి పరలోకములో స్వర్గం అనుగ్రహించెదనని ఖచ్చితమైన వాగ్దానము అల్లాహ్ చేసినాడు. అందులో ఎలాంటి సంశయం లేదు.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం యొక్క పవిత్ర ఉపదేశములు:**

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ రచనలలో, బోధనలలో దైవ మార్గంలో ఖర్చు చేయు విషయంను గూర్చి ఎంతో విపులీకరించిరి. అంతేగాకుండా తమ అనుచరులకు దాని ప్రాముఖ్యత మరియు ప్రాధాన్యత, ఆవశ్యకతను గూర్చి తెలియజేస్తూ ఈ మార్గంలో ముందుకు రావాలని సూచించడం జరిగింది. ఆ అనంత సంపథలో నుండి కొన్నింటిని ఉదాహరణగా నేను మీ ముందు ప్రస్తావించెదను.

విజ్ఞానము, వివేకము, ఆధ్యాత్మిక ప్రభావం దృష్ట్యా ఆ ఉపదేశములకు ఎంతో ప్రాధాన్యత గలదు. కావున వాటికి తమ హృదయంలో చోటు కల్పించేవారి అవసరం మాత్రమే నేడు గలదు. వారు (అ) ఇట్లనిరి: “ అల్లాహ్ తాలా మార్గంలో తమ శక్తి సామార్థ్యములన్నింటిని జీవం ఉన్నంత కాలము అర్పించడమే స్వచ్ఛమైన ఇస్లాం. సత్ఫలితముగా పావనమైన జీవితంనకు అర్హులగుదురు గాకా!.

(అల్ హకం, సంపుటి 4, సంఖ్య 29, తేది ఆగస్టు 16, 1900. పుట 3, మల్ఫూజాత్ సంపుటి 2, పుట 90)

“ స్వచ్ఛముగా భోగభాగ్యముల నిచ్చువాడు అల్లాహ్‌యే. అతనిపై నమ్మకంను కల్గి ఉన్న వ్యక్తి ఏనాడు సిరిసంపదల నుండి దూరం కాడు. అతడు వివిధ మార్గాల ద్వారా, వివిధ ప్రాంతాల నుండి తనపై మక్కువను పెంచుకునే వారికి సిరిసంపదలను అందించును. నాపై నమ్మకంను కల్గిన వారికి, నాపై విశ్వసనీయత ఉన్నవారికి నేను ఆకాశము నుండి వర్షింపజేయును. వారి పాదాల క్రింది నుండి బహిర్గతము చేయుదును. అందుకే ప్రతి ఒక్కరు దేవునిపై నమ్మకమును పెంచుకోవాలి. ” ( మల్ఫూజాత్ సంపుటి 9, పుట 360)

“ ఏ వ్యక్తి...... అత్యవసర కార్యములలో ధనమును ఖర్చు చేయు వ్యక్తి ధనములో తరుగుదల వచ్చునని నేను భావించడం లేదు. పైగా అతని ధనములో శుభములు కల్గును. అందుకే అల్లాహ్ తాలాపై పూర్తి నమ్మకాన్ని పెంచుకొని, పూర్తి సుగుణాలతో, ధైర్యముతో, సహాసంతో ముందుకు సాగగలరు, ఇదే దైవ మార్గంలో ఖర్చు చేయు సరైన సమయం. ఆ తరువాత వచ్చు కాలంలో ఒక బంగారు పర్వతమును దైవ మార్గములో ఖర్చు చేసినను నేడి చేసిన కొన్ని పైసల త్యాగమునకు అది సరితూగదు.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz